
శుక్రవారం 26, డిసెంబర్ 2025
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## రైతుగా మారిన మంత్రి నిమ్మల

- కాస్త విరామం దొరకడంతో పార పట్టిన వైనం



7






# ఆదర్శప్రాయుడు వాజ్‌పేయి

ఆయన అనుసరించిన విధానం.. నాకు ప్రేరణ!

అటల్ కాంస్య విగ్రహావిష్కరణ సభలో కేంద్ర మంత్రి చౌహాన్

సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులతో కలిసి నివాళి

సుపరిపాలన దినోత్సవంలో ప్రత్యేక పోస్టల్ స్టాంప్ ఆవిష్కరణ

4

## వాజ్‌పేయి సంస్కరణలే

# దేశాభివృద్ధికి కేంద్ర బిందువు

భారతీయుల గుండెల్లో వాజ్‌పేయి చిరస్థాయిగా నిలుస్తారు

ఎన్టీఆర్, వాజ్‌పేయి ఎప్పుడూ గుర్తుండేలా స్మృతివనాల అభివృద్ధి

సంపద సృష్టి పీపీపీ ద్వారానే సాధ్యమని 30 ఏళ్లుగా నిరూపితం

పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే జైల్లో వేస్తామనే వారిని ఏమనాలి.?

ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి యాత్ర ఆగదు

వాజ్‌పేయిలాంటి మహోన్నతులతో రాజకీయం చేశాను...

ఇప్పుడు చిల్లర వ్యక్తులతో చేయాల్సి వస్తోంది: సీఎం చంద్రబాబు

రాజధానిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం, కేంద్రమంత్రి చౌహాన్

వాజ్‌పేయి చిత్రంతో కూడిన పోస్టల్ స్టాంప్ ఆవిష్కరణ

3

# వ్యవసాయ వర్శిటీ హామీ నెరవేర్చండి



- కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయండి
- సూక్ష్మ నీటి సాగు విస్తరణకు రూ.695 కోట్లు కేటాయించండి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన సీఎం చంద్రబాబు
- వ్యవసాయరంగ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పలు వినతులు
- రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలు వివరించిన సీఎం చంద్రబాబు

2

# జగన్.. ఏమిటీ ఉన్మాదం?

- మారణాయుధాలతో పుట్టిన రోజు వేడుకలా
- వైసీపీ మూకలపై ఆర్మ్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి
- పెట్టుబడిదారులను భయపెట్టే కుట్రలో జగన్ ముఠా
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా మండిపాటు

2



## వైద్యారోగ్య రంగంలో

# పీపీపీతో 7 ప్రయోజనాలు

- అవకాశాలను రాష్ట్రాలు ఉపయోగించుకోవాలి
- కేంద్రంతో సమన్వయానికి ప్రత్యేక సెల్ పెట్టండి
- మూడేళ్లలో చేపట్టే ప్రాజెక్టులను రూపొందించాలి
- 30 నుంచి 40 శాతం కేంద్ర సాయం అందజేస్తాం
- ఆ విధానాన్ని ప్రోత్సహించేందుకు





వయబిలిటీ గ్యాప్ ఫండింగ్

- మంత్రి సత్యకుమార్‌కు కేంద్ర ఆరోగ్య మంత్రి సుదీర్ఘ లేఖ

6



అమరావతి నిర్మాణంలో

## మరో కీలక ఘట్టం

- హైకోర్టు ఐకానిక్ భవన నిర్మాణానికి శ్రీకారం
- రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభించిన మంత్రి నారాయణ
- 2027 నాటికి పూర్తి చేస్తామని స్పష్టీకరణ

4

## సంక్రాంతి నాటికి గుంతలు లేని రోడ్లు

- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

6

## 22-ఏ భూములపై నేడు మెగా గ్రీవెన్స్‌సెల్

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ‘మీ చేతికి.. మీ భూమి’ కార్యక్రమం
- జిల్లాలో అర్హులైన రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపు

7

# వ్యవసాయ వర్శిటీ హామీ నెరవేర్చండి

- కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డు ఏర్పాటు చేయండి
- సూక్ష్మ నీటి సాగు విస్తరణకు రూ.695 కోట్లు కేటాయించండి
- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కోరిన సీఎం చంద్రబాబు
- వ్యవసాయరంగ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పలు వినతులు
- రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానాలు వివరించిన సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): వ్యవసాయం-అనుబంధ రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం, రైతుల ఆదాయాన్ని పెంపొందించేలా కేంద్రం మరింతగా సహకరించాలని కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి చేశారు. కొబ్బరి పార్క్, ఆక్వా ల్యాబ్, మ్యాంగో బోర్డుతో సహా వ్యవసాయ విశ్వ విద్యాలయాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని కోరారు. ఏపీ పునర్విభజన చట్టం-2014, షెడ్యూల్ 13లో పేర్కొన్నట్టుగా రాష్ట్రంలో కేంద్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో ముఖ్యమంత్రి కోరారు. ఇందుకు సంబంధించి రూ.2,585 కోట్ల అంచనాలతో డీపీఆర్‌ను వ్యవసాయ పరిశోధన, విద్య విభాగానికి సమర్పించినట్టు చెప్పారు.

### ఉత్తమ విధానాలతో వృద్ధి సాధించాం

మరోవైపు రాష్ట్రంలో వ్యవసాయరంగ అభివృద్ధికి, అన్నదాతల సంక్షేమానికి తీసుకున్న చర్యలను, అనుసరిస్తున్న విధానాలను కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. వ్యవసాయం- అనుబంధ రంగాల్లో 10.70 శాతం వృద్ధి నమోదు చేసినట్టు తెలిపిన ముఖ్యమంత్రి... ఇందుకోసం పంచ సూత్రాల ప్రణాళికను అమలు చేస్తున్నామన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వాల మద్దతుపై ప్రధానంగా దృష్టి పెట్టామని చెప్పారు.

### వ్యవసాయాభివృద్ధికి సహకరించాలంటూ చేసిన వినతులివే..

అమరావతి పర్యటనలో భాగంగా సీఎం క్యాంపు కార్యాలయానికి వచ్చిన శివరాజ్ సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి వినతి పత్రం అందించారు. రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి అగ్రికల్చర్ యూనివర్శిటీ సహా సీఎం సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్న అంశాలు:

- పీఎం ఆర్కేవీవై-పీడీఎంసీ పథకం కింద సూక్ష్మ సాగునీటి విస్తరణకు అదనంగా రూ.695 కోట్లు కేటాయించాలి.
- అరటి పంట రవాణాలో నష్టాలు తగ్గించేందుకు, మార్కెట్ యాక్సెస్ పెంచేందుకు రైల్వే వ్యాగన్ల ద్వారా అరటి రవాణాకు సబ్సిడీ కల్పించాలి.
- కొబ్బరి ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి రూ.200 కోట్ల అంచనా వ్యయంతో కొబ్బరి పార్క్ ఏర్పాటుకు అనుమతి.
- పట్టు పురుగుల పెంపకం షెడ్లకు 2025-26నుంచి నిలిచిపోయిన 'వీబీ జీ రామ్ జీ' కింద సాయం.
- ప్రకృతి సాగులో శాస్త్రీయ పరిశోధనలకు ప్రాధాన్యత కల్పించాలి.
- పీఎం-ప్రణామ్ కింద నిధుల విడుదలను వేగవంతం చేయాలి.
- ఎన్ఎంఎన్ఎఫ్ 2026-27 సంవత్సరానికి 10,000సహజ సాగు క్లస్టర్లకు అనుమతినివ్వాలి.
- 2025-26లో మంజూరైన 5,000 క్లస్టర్ల నిర్వహణ ఖర్చులు కేంద్రం భరించాలి.
- రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షలమంది రైతులు సహజ సాగు అమలు చేస్తున్న నేపథ్యంలో, వచ్చే ఐదేళ్లలో 20,000 అదనపు క్లస్టర్ల కేటాయించాలి.
- ఆంధ్రప్రదేశ్‌ను సహజ సాగుకు జాతీయ వనరుల రాష్ట్రంగా ప్రకటించాలి.
- విజయవాడ, అమరావతిలో అత్యాధునిక ఆక్వా ల్యాబ్ ఏర్పాటు చేయాలి.
- పులికాట్ సరస్సు అభివృద్ధి పనులకు నిధులు సమకూర్చాలి.
- ఆపరేషన్ గ్రీన్స్ కింద ఆహార ప్రాసెసింగ్ మంత్రిత్వ శాఖవద్ద పెండింగ్‌లో ఉన్న రూ.19.05 కోట్ల నిధుల విడుదల చేయాలి.
- ఫుడ్ ప్రాసెసింగ్ ఇంక్యుబేషన్ సెంటర్లకు అనుమతులివ్వాలి.
- ఎన్ఐఎఫ్‌టీఈఎం ప్రాంతీయ కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు చేయాలి.
- ఏపీ మార్క్‌ఫెడ్ ద్వారా 20 మిలియన్ కిలోల హెచ్డీ బర్లీ పొగాకు సేకరణకు రూ.150 కోట్ల సాయం చేయాలి.
- రాష్ట్రంలో మ్యాంగో బోర్డు, ఐసీఏఆర్ ప్రాంతీయ కార్యాలయాల ఏర్పాటుకు అనుమతివ్వాలి.
- ఎన్ఎఫ్‌డీబీ అమరావతికి తరలించాలి.
- పీఎంఎంఎస్‌వై కింద సబ్సిడీ 60 శాతానికి పెంచాలి.
- అమరావతిలో అఖిల భారత రొయ్యల సమాఖ్య ఏర్పాటు చేయాలి అని సీఎం చంద్రబాబు నాయుడు కోరారు.




## దయామయుడు.. రాజనీతిజ్ఞుడు వాజ్‌పేయి

**- జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు నివాళి**

అమరావతి (చైతన్య రథం): దేశ సేవలో అరుదైన దయాగుణ రాజనీతిజ్ఞుడు, దార్శనికుడు అటల్ బిహారీ వాజ్‌పేయి అని సీఎం చంద్రబాబు నివాళి అర్పించారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా హృదయపూర్వక నివాళి అర్పిస్తూ.. ఎక్స్ వేదికపై పోస్టు పెట్టారు. ఆయన పేరు లాగే వాజ్‌పేయి కూడా దేశానికి సేవ చేయాలనే సంకల్పంలో అటల్. అరుదైన దయగల రాజనీతిజ్ఞుడు, హృదయపూర్వక కవి. ఆయన సమగ్రత, వినయం, పార్టీ శ్రేణులకు అతీతంగా ఏకాభిప్రాయాన్ని నిర్మించే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందిన దార్శనిక నాయకుడు. ఆయన భారతదేశ భద్రతను బలోపేతం చేశారు. పాలనకు కొత్త దిశానిర్దేశం చేశారు. తన మాటలు, చర్యలతో తరాలకు స్ఫూర్తినిచ్చారు. ఆయనతో కలిసి పనిచేసే, ఆయన జ్ఞానం నుండి కొంత నేర్చుకునే అదృష్టం నాకు దక్కింది. మన దేశ వృద్ధికి ఆయన చేసిన పరివర్తనాత్మక కృషికి ఆయన ఎల్లప్పుడూ మన స్మృతిలో శాశ్వతంగా నిలుస్తారు" అని పేర్కొన్నారు.

# జగన్.. ఏమిటీ ఉన్మాదం?

- మారణాయుధాలతో పుట్టిన రోజు వేడుకలా
- వైసీపీ మూకలపై ఆర్మ్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలి
- పెట్టుబడిదారులను భయపెట్టే కుట్రలో జగన్ ముఠా
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా మండిపాటు



అమరావతి (చైతన్యరథం): మారణాయుధాలు ధరించి బహిరంగంగా ప్రదర్శనలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదమని, ఇటువంటి చర్యలపై ఆర్మ్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ... సమాజంలో భయాందోళనలు సృష్టించేలా వ్యవహరించిన వారిపై సంబంధిత అధికారులు తక్షణం చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసీపీ శ్రేణులు వేట కొడవళ్లు వంటి మారణాయుధాలతో ప్రదర్శనలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం అత్యంత దారుణమని మండిపడ్డారు. ఇటువంటి హింసాత్మక ప్రదర్శనలు రాష్ట్రంలో శాంతి,భద్రతలకు భంగం కలిగించడమే కాకుండా, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, స్పష్టమైన విజన్‌తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చేందుకు ప్రముఖ కంపెనీలు, పెట్టుబడిదారులు, ఆకర్షితుల వుతున్నారని పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధి, ఐటీ, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో రాష్ట్రబ్రాండ్ ఇమేజ్‌ను దేశవ్యాప్తంగా, అంతర్జాతీయంగా పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రంలో శాంతి, భద్రతలు, స్థిరమైన పాలన ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని.. తద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు స్పష్టమైన విధానాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు తీసుకెళ్తున్నారని కొనియాడారు.

### కుట్రలో భాగంగానే..

వైఎస్సార్‌సీపీ, జగన్ ముఠా హింసాత్మక ప్రదర్శనల ద్వారా రాష్ట్రాన్ని అశాంతి వైపు నెట్టే ప్రయత్నం చేస్తోందని పల్లా ధ్వజమెత్తారు. పెట్టుబడిదారులను భయపెట్టే కుట్రలో భాగంగానే ఈ తరహా మారణాయుధాల ప్రదర్శనలు నిర్వహిస్తున్నారన్నారు. జగన్‌కు ఉన్న నేర చరిత్ర కారణంగానే ఇలాంటి సంస్కృతిని ఆయన ప్రోత్సహిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.

### ప్రజలు గమనిస్తున్నారు

తమకు నచ్చని వారిని "రప్పా రప్పా నరుకుతాం" అంటూ ప్లకార్డులు ప్రదర్శించడం వైసీపీ శ్రేణుల మానసిక స్థితిని బహిర్గతం చేస్తోందన్నారు. ఈ హింసాత్మక ధోరణలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఇటువంటి బెదిరింపులు ప్రజాస్వామ్యంలో అనుమతించదగ్గవి కాదని స్పష్టం చేశారు. జగన్, వైసీపీ శ్రేణుల తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని, కానీ ఈ హింసాత్మక రాజకీయ సంస్కృతిని మాత్రం తెలుగుదేశం పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని తేల్చి చెప్పారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే ప్రయత్నాలను కఠినంగా అణచివేయాలని సూచించారు.

అధికారంలోకి వచ్చేస్తున్నామని జగన్ పగటి కలలు కంటున్నారని ఎద్దేవా చేసిన పల్లా శ్రీనివాస్.. ప్రజలు ఇప్పటికే ఆయన హింసాత్మక పాలనను తిరస్కరించారని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని హింస, భయాందోళనల వైపు నెట్టే రాజకీయాలకు ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వబోరని స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళ్లే చంద్రబాబు నాయుడు విజన్‌కు ప్రజలు అండగా ఉన్నారని స్పష్టం చేశారు.



# వాజ్‌పేయి సంస్కరణలే
# దేశాభివృద్ధికి కేంద్ర బిందువు

- భారతీయుల గుండెల్లో వాజ్‌పేయి చిరస్థాయిగా నిలుస్తారు
- ఎన్టీఆర్, వాజ్‌పేయి ఎప్పుడూ గుర్తుండేలా స్మృతివనాల అభివృద్ధి
- సంపద సృష్టి పీపీపీ ద్వారానే సాధ్యమని 30 ఏళ్లుగా నిరూపితం
- పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తే జైల్లో వేస్తామనే వారిని ఏమనాలి.?
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి యాత్ర ఆగదు
- వాజ్‌పేయిలాంటి మహోన్నతులతో రాజకీయం చేశాను...
- ఇప్పుడు చిల్లర వ్యక్తులతో చేయాల్సి వస్తోంది: సీఎం చంద్రబాబు
- రాజధానిలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం, కేంద్రమంత్రి చౌహాన్
- వాజ్‌పేయి చిత్రంతో కూడిన పోస్టల్ స్టాంప్ ఆవిష్కరణ

అమరావతి (చైతన్య రథం): మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ ప్రవేశపెట్టిన సంస్కరణలే అభివృద్ధికి కేంద్ర బిందువుగా మారాయని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశానికి వాజ్‌పేయి సుపరిపాలన పరిచయం చేశారని కొనియాడారు. అమరావతి రాజధానిలోని వెంకటపాలెంలో వాజ్‌పేయి విగ్రహావిష్కరణలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి పాల్గొన్నారు. అనంతరం వాజ్‌పేయి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన సుపరిపాలన దినోత్సవం బహిరంగ సభలో ప్రసంగించారు. అంతకుముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.

### వాజ్‌పేయి గుర్తుండేలా స్మృతివనం

డిసెంబర్ 25 ఒక చారిత్రాత్మక రోజు అని, యుగపురుషుడు వాజ్‌పేయి పుట్టిన రోజని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. 'వాజ్‌పేయి శత జయంతిని దేవతల రాజధాని ప్రజా రాజధానిలో నిర్వహించుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉండేలా రాజధాని నిర్మిస్తున్నాం. ఇందుకు సహకరిస్తోన్న రైతులను అభినందిస్తున్నా. ఒక్క రూపాయి తీసుకోకుండా రాజధానికి 34 వేల ఎకరాల భూమినిచ్చిన రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. దేశం గర్వించే నేత, అరుదైన నాయకుడు వాజ్‌పేయ్. వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలకు రాజధానిలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ కోరారు. చరిత్ర గుర్తుంచుకునేలా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పాం. ఈనెల 11నుంచి అటల్ మోదీ సుపరిపాలన యాత్రను బీజేపీ చేపట్టింది. 26 జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయ్ విగ్రహాలు ఏర్పాటు చేశారు. మూడు పార్టీల నేతలంతా కలిసి అటల్ మోదీ సుపరిపాలన యాత్రను విజయవంతం చేశారు. ఆయన చరిత్ర, చేసిన మంచి పనులు ప్రజలకు గుర్తుండేలా స్మృతివనం ఏర్పాటు చేస్తాం' అని సీఎం ప్రకటించారు.

### నాకు నిత్య స్ఫూర్తి ఎన్టీఆర్

తనకు నిత్యం స్ఫూర్తినిచ్చే నేత ఎన్టీఆర్ అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో కాంగ్రెస్ వ్యతిరేక భావజాలనికి బీజం వేసిన వ్యక్తి ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. 'ఎన్టీఆర్, వాజ్‌పేయి చాలా చనువుగా ఉండేవారు. 1984లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని ఇందిరాగాంధీ రద్దు చేస్తే అద్వానీ, వాజ్‌పేయి ఎన్టీఆర్‌ను ముందుకు నడిపించారు. నేషనల్ ఫ్రంట్ ద్వారా యాంటీ కాంగ్రెస్‌కు బీజం వేసి ప్రభుత్వాన్ని కూడా ఎన్టీఆర్ ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్, వాజ్‌పేయి ప్రజలకు ఎప్పుడూ గుర్తుండేలా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దుతాం' అని చంద్రబాబు వెల్లడించారు.

### దేశ ప్రగతికి వాజ్‌పేయి గట్టి పునాదులు

'నేను చాలామంది నేతలను దగ్గరగా చూశాను. నాడు వాజ్‌పేయ్, నేడు ప్రధాని మోదీ విశిష్ట లక్షణాలు, చరిత్ర తిరగరాసే నాయకత్వం ఉన్నవారు. వాజ్‌పేయి మధ్యప్రదేశ్‌లో సాధారణ కుటుంబంలో జన్మించారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. జన్‌సంగ్, బీజేపీనుంచి 10సార్లు లోక్‌సభకు, 2సార్లు రాజ్యసభకు ఎంపికయ్యారు. వాజ్‌పేయి తెలివైన నాయకుడే కాదు.. అద్భుత కవి.. మానవతా వాది. నాతో చాలా సన్నిహితంగా ఉంటారు. నేను ఆయన ఆలోచనలు తెలిసిన వ్యక్తిని. దేశ ప్రగతికి గట్టి పునాదులు వేశారు. నేడు జాతీయ రహదారులపై తిరుగుతున్నామంటే దానికి ఆయన చొరవే కారణం. మనదేశంలో రోడ్లు గతంలో అధ్వాన్నంగా ఉండేవి. నేను చిన్నదేశమైన మలేషియాకు వెళ్లి అక్కడున్న 8 వరుసల రహదారులను చూసి వాజ్‌పేయ్‌కి వివరించాను.




ఇంతపెద్ద దేశంలోనే మనం మంచి రోడ్డు వేయలేకపోతున్నామని ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో మొదటి సారి చెన్నై- తడకు జాతీయ రహదారి నిర్మించారు. నాలెడ్జి ఎకానమీకి వెన్నెముక టెలికామ్ సెక్టార్‌లో డీరెగ్యులేషన్ ప్రారంభించి ప్రగతికి పునాది వేశారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ 4జీ రివల్యూషన్‌తో ముందుకు దూసుకెళ్తున్నారు. పీపీపీ విధానంలో దేశం అభివృద్ధి అవుతుంది. ఏ దేశంకంటే మనం తక్కువ కాదని చెప్పి ఆచరణలో పెట్టిన వ్యక్తి వాజ్‌పేయ్. రోడ్లు, ఎయిర్‌పోర్టులు వంటి వివిధ ప్రాజెక్టులు తీసుకొచ్చారు. హైదరాబాద్‌లో గతంలో చిన్న ఎయిర్ పోర్టు ఉండేది. పెద్దగా విమానాలు వచ్చేవి కావు. విమానాశ్రయం అభివృద్ధి కోసం వాజ్‌పేయిని కలిసిన వెంటనే ఓపెన్ స్కై పాలసీ తీసుకొచ్చారు. హైదరాబాద్‌కు గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టు వచ్చిందంటే దానికి కారణం వాజ్‌పేయి. ఓపెన్ స్కై పాలసీ, నగరాల మధ్య రహదారులులాంటి వివిధ సంస్కరణలు దేశ ప్రగతికి కీలక బిందువుగా నిలిచాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



### అబ్దుల్ కలాం, వాజ్‌పేయి భారతరత్నాలు

అణు పరీక్షలు చేస్తే దేశానికి నిధులు ఇవ్వమని అప్పట్లోనే అమెరికా స్పష్టం చేసినా వెరవకుండా అణుపరీక్షలు నిర్వహించారు. 1999లో 36మంది ఏపీనుంచి ఎంపీలయ్యారు. 29మంది టీడీపీ, ఏడుగురు బీజేపీనుంచి గెలిచి వాజ్‌పేయికి అండగా నిలిచారు. నాటి కార్గిల్ యుద్ధం, నేటి సింధూర్ చరిత్రలో నిలుస్తాయి. మన దేశం జోలికి వస్తే... మన శక్తి ఏంటో ప్రపంచానికి చూపిన నేతలు వాజ్‌పేయి, మోదీ. దేశంలో అణువిద్యుత్‌కు అబ్దుల్ కలాం శ్రీకారం చుట్టారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతిగా వాజ్‌పేయి ఎంపిక చేశారు. అందులో నేను కూడా భాగస్వామిగా ఉండడం నా అదృష్టం. అబ్దుల్ కలాం, వాజ్‌పేయి భారత రత్నాలు. కొందరు నాయకులు స్ఫూర్తినిస్తారు. మరి కొంతమంది దేశం కోసం బతుకుతారు... దేశం కోసమే ఆలోచిస్తారు. వంద ఏళ్ల తర్వాత కూడా వాజ్‌పేయిని స్మరించుకుంటున్నామంటే అదీ ఆయన గొప్పతనం. భారతీయుల గుండెల్లో చిరస్థాయిగా వాజ్‌పేయి ఉంటారు. సుపరిపాలన ఆయన చూపిన మార్గం' అని సీఎం చంద్రబాబు వివరించారు.

### హైటెక్ సిటీతో సైబరాబాద్..
### క్వాంటం వ్యాలీతో అమరావతి ప్రారంభం

'మోదీ వచ్చాక 11వ స్థానంలో ఉన్న ఆర్థిక వ్యవస్థ 4వ స్థానికి వచ్చింది. త్వరలోనే 3వ స్థానానికి వస్తాం. 2047నాటికి మన దేశం ప్రపంచంలో నెంబర్ 1గా తయారవుతుంది. ఆ సత్తా, శక్తి నరేంద్ర మోదీకి ఉంది. తెలుగువారిని అగ్రభాగాన నిలబెట్టే బాధ్యత తీసుకుంటా. ప్రపంచంలో భారతీయులు నెంబర్ 1గా ఉంటారు. భారతీయుల్లో తెలుగువారు నెంబర్ 1గా ఉంటారు. శివరాజ్ సింగ్ చౌహాన్ సీఎంగా చేశారు. ప్రజల కోసం ఆయన బతికారు. ఆలోచించారు. ఏ పదవిలో ఉన్నా వన్నె తెస్తారు. ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. ఎప్పుడూ ప్రజల మనిషిగా ప్రజల హృదయాల్లో నిలవాలని పని చేస్తున్నారు.

- (మిగతా వివరాలు 4లో)





# ఆదర్శప్రాయుడు వాజ్‌పేయి

- ఆయన అనుసరించిన విధానం.. నాకు ప్రేరణ!
- అటల్ కాంస్య విగ్రహావిష్కరణ సభలో కేంద్ర మంత్రి చౌహాన్
- సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులతో కలిసి నివాళి
- సుపరిపాలన దినోత్సవంలో ప్రత్యేక పోస్టల్ స్టాంప్ ఆవిష్కరణ



అమరావతి (చైతన్య రథం): రాజనీతిజ్ఞుడు అటల్ బిహారీ వాజ్‌పేయి ఎప్పటికీ అన్ని రంగాల్లో తనకు ప్రేరణ అని కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఉద్ఘాటించారు. తుళ్లూరు మండలం వెంకటపాలెంలో అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి సందర్భంగా 15 అడుగుల కాంస్య విగ్రహావిష్కరణ సభను గురువారం నిర్వహించారు. ఆ ప్రదేశాన్ని అటల్ బిహారీ వాజ్‌పేయి స్మృతివనంగా తీర్చిదిద్దనున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సుపరిపాలన దినోత్సవ బహిరంగ సభలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్‌పేయి అన్ని రంగాల్లో తనకు ప్రేరణ అన్నారు. కడవరకూ ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేసుకున్నారు. పోఖ్రాన్ అణ్వాయుధ పరీక్షలు చేపట్టిన ధీరుడని, అమెరికా ఆక్షలు విధించినా పట్టించుకోలేదని గుర్తు చేసుకున్నారు. అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. గ్రామ వికాసం, స్వర్ణ చతుర్భుజికి పెద్దపీట వేశారని గుర్తు చేసుకుంటూ నివాళి అర్పించారు. ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదురీదుతాననే వాజ్‌పేయి చెప్పేవారన్నారు. సమృద్ధి భారత్ కింద.. నరేంద్ర మోదీ, చంద్రబాబు కలిసి వికసిత్ భారత్‌కు మార్గదర్శకత్వం వహిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాదును ఐటీ రాజధానిగా చేసిన చంద్రబాబు నాయుడు.. ఆంధ్రలో క్వాంటం వ్యాలీకి రూపకల్పన చేస్తున్నారని కొనియాడారు. రాష్ట్రాభివృద్ధికి సహకారం అదించేందుకు ప్రధాని సహకారం అందిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ఆనంద ఆంధ్రప్రదేశ్‌గా రూపాంతరం చెందాలని ఆకాక్షించారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ మాట్లాడుతూ సుజల ధార, వాంబే కాలనీలు, కిసాన్ క్రెడిట్ కార్డులువంటి చాలా కార్యక్రమాలు తీసుకువచ్చారన్నారు. రోడ్లు, రహదారులు, విమాన సర్వీసులు అనుసంధానం చేయడంలో వాజ్‌పేయి చొరవ చూపారన్నారు.

కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ జాతీయ స్ఫూర్తిని జ్వలింపజేసిన నేత అటల్ బిహారీ వాజ్‌పేయి అన్నారు. కార్యదక్షత కలిగిన వ్యక్తిగా.. అంతర్జాతీయస్థాయిలో ఆయన దౌత్య దృక్పథం ఎనలేనిదని నివాళి అర్పించారు. అధికారమున్నా అహంకారం లేని నాయకుడిగా అభివర్ణించారు. దేశంలో ప్రజలు ముఖ్యం, పదవులు కాదని స్పష్టం చేసిన వ్యక్తి వాజ్‌పేయి అంటూ.. సమాజంలో ముందుచూపు గల వ్యక్తిగా చంద్రబాబు నాయుడిని గుర్తించారని, టెలికం సంస్కరణలలో ముఖ్యమంత్రి సూచనలు స్వీకరించారని గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర పర్యాటక మంత్రి, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ వాజ్‌పేయి అజాత శత్రువన్నారు. అనేక కార్యక్రమాలకు వాజ్‌పేయి శ్రీకారం చుట్టారని, ఆ పునాదులపై ప్రస్తుతం గట్టి వ్యవస్థ ఏర్పాటవుతుందన్నారు. విలువలుగల రాజకీయాలు చేశారని అంటూ.. విదేశాంగ మంత్రిగా దేశం గొప్పదనాన్ని చాటి చెప్పారని వాజ్‌పేయిని కీర్తించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ అద్భుత పాలన అందించిన రాజనీతిజ్ఞుడు వాజ్‌పేయిగా అభివర్ణిస్తూ.. వివిధ రంగాల్లో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చారని నివాళి అర్పించారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ 15 అడుగుల వాజ్‌పేయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం అదృష్టంగా, ఆయనపట్ల ఉన్న గౌరవానికి నిదర్శనంగా పేర్కొన్నారు. సంస్కృతికి నిలయంగా దేశం ఉండాలని, చివరి వ్యక్తికి అవకాశాలు అందాలని ఆలోచన చేసిన వ్యక్తి అటల్ బిహారీ వాజ్‌పేయి అందరికీ ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ, ఎంపీ సి.యం.రమేష్, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, నసీర్ అహ్మద్, ధూళిపాటి నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులు, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కోటేశ్వర రావు, ఎన్ రమేష్‌నాయుడు, కృష్ణయ్య, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఇతర అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## వాజ్‌పేయి సంస్కరణలే దేశాభివృద్ధికి కేంద్ర బిందువు



(3వ పేజీ తరువాయి)

ఇటువంటి నాయకులతో పని చేయడం ఆనందంగా ఉంది. రాజధాని నిర్మాణ పనుల్లో వేగం పెంచాం. ఇంకా గేరు మార్చుతాం. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీ భవనాలను వాజ్ పేయి ప్రారంభించారు. హైటెక్ సిటీతో సైబరాబాద్ ప్రారంభమైంది. క్వాంటమ్ వ్యాలీతో అమరావతి ప్రారంభమవుతోంది" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

### మెడికల్ కాలేజీలు కట్టేవారిని జైల్లో పెడతారా.?

"అమరావతి, పోలవరం, హైవేలువంటి కీలక ప్రాజెక్టులకు మోదీ, కేంద్రం సహకరిస్తోంది. రాష్ట్రం మొన్నటి వరకు వెంటిలేటర్‌పై ఉంది. ఇప్పుడు నిలదొక్కుకుని ముందుకెళ్తోంది. వాజ్‌పేయి చేసిన అభ్యుద్ధి, చూపిన దారి అందరికీ స్ఫూర్తి. పీపీపీ విధానం గురించి తెలియని వారు ప్రైవేట్‌పరం అంటూ మాట్లాడుతున్నారు. కేంద్రం కూడా పీపీపీ విధానంపై స్పష్టంగా ఉంది. మెరుగైన సేవలు, ఉద్యోగాలు కల్పించాలంటే పీపీపీ విధానం బెస్ట్ అని చెప్తోంది. పీపీపీ పద్ధతిలో చేపట్టే మెడికల్ కాలేజీల నిర్మాణానికి వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ ద్వారా ఆర్థిక మద్దతు కూడా ఇస్తున్నాం. పీపీపీ విధానంలో రోడ్డు వేస్తే, ఎయిర్ పోర్టు కడితే ప్రయివేట్ వ్యక్తులకు చెందదు. ప్రభుత్వం ఆధీనంలోనే ఉంటుంది.

నియమాల ప్రకారం కొన్ని సంవత్సరాలు నిర్వహించి ప్రభుత్వాలకు అప్పగిస్తారు. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు కడితే జైల్లో పెడతామని బెదిరిస్తున్నారు. అభివృద్ధి చేసే వారిని జైల్లో పెడతామనే వారిని ఏమనాలో ప్రజలే ఆలోచించుకోవాలి. 2047నాటికి మనదేశం ప్రపంచలో నెంబర్ 1గా ఉండాలంటే... దానికి ఏపీ ట్రెండ్ సెట్టర్‌గా ఉండాలని నేను ఆలోచన చేస్తున్నా. అలాంటి నేను రాష్ట్రంలోని అభివృద్ధి వ్యతిరేకులతో రాజకీయం చేయాల్సి వస్తోంది. నాడు వాజ్‌పేయితో కలిసి రాజకీయం చేశాను. కానీ నేడు చిల్లర వ్యక్తులతో రాజకీయాలు చేస్తున్నందుకు బాధగా ఉంది. ఎవరెన్ని చెప్పినా, అడ్డంకులు సృష్టించిన అభివృద్ధి ఆగదు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని అందించేందుకు ఎన్టీఆర్, వాజ్‌పేయ్ స్ఫూర్తితో ముందుకెళ్తా' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



## అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం

- హైకోర్టు ఐకానిక్ భవన నిర్మాణానికి శ్రీకారం
- రాఫ్ట్ ఫౌండేషన్ పనులు ప్రారంభించిన మంత్రి నారాయణ
- 2027 నాటికి పూర్తి చేస్తామని స్పష్టీకరణ



అమరావతి(చైతన్యరథం): ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ఘట్టం చోటుచేసుకుంది. హైకోర్టు నిర్మాణానికి రాఫ్ట్ ఫౌండేషన్ పనులను పురపాలకశాఖ మంత్రి నారాయణ గురువారం ప్రారంభించారు. రెండతస్తుల బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మరో ఏడంతస్తుల్లో ఐకానిక్ భవనంగా హైకోర్టు నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. రాజధానిలో మొత్తం ఏడు నిర్మాణాలను ఐకానిక్ భవనాలుగా నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు. నార్మన్ ఫాస్టర్స్ అండ్ పార్ట్‌నర్స్ ఇచ్చిన డిజైన్‌తో హైకోర్టు నిర్మాణపనులు చేపట్టినట్లు మంత్రి నారాయణ పేర్కొన్నారు. మొత్తం 21లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 52కోర్టు హాల్స్‌తో హైకోర్టు నిర్మాణం జరుగుతుందని తెలిపారు. 2,4,6 అంతస్తుల్లో కోర్టు హాళ్లు ఉంటాయి..8వ అంతస్తులో ప్రధాన న్యాయ మూర్తి కోర్టు ఉంటుందన్నారు.మొత్తం 45000 టన్నుల స్టీల్‌ను ఈ భవన నిర్మాణంలో వాడుతున్నామని వెల్లడించారు. 2027 చివరికి హై కోర్టు నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంచేసిన అవకతవకలవల్ల రాజధాని అమరావతి పనులు ఆలస్యం అయ్యాయన్నారు.

## చంద్రబాబు ప్రోత్సాహంతోనే రాజకీయాల్లోకి వచ్చా...!

## కూటమి ప్రభుత్వం వచ్చాక...

# అన్నివర్గాలకు ఆర్థిక స్వావలంబన!





**బూర్ల రామాంజనేయులు**
**ప్రత్తిపాడు ఎమ్మెల్యే**

*(చైతన్యరథం ప్రతినిధి - అమరావతి)*

కర్నూలుజిల్లా ఆలూరులో సామాన్య దళిత కుటుంబంలో పుట్టిన బూర్ల రామాంజనేయులు సీనియర్ ఐఎఎస్ అధికారిగా పరిపాలనలో, శాసనసభ్యుడిగా రాజకీయాల్లో తమదైన ముద్ర వేసుకున్నారు. తన 35ఏళ్ల సర్వీసులో 25సంవత్సరాలు చంద్రబాబు హయాంలోనే వివిధ హోదాల్లో సేవలందించారు. కర్నూలు జిల్లా ఆలూరులో పుట్టిన రామాంజనేయులు చిన్నతనంలో తల్లిదండ్రులను కోల్పోవడంతో అవ్వ,తాతల సంరక్షణలో పెరిగారు. అలూరులోనే ఇంటర్ మీడియట్, అనంతపురం ఆర్ట్స్ కాలేజిలో డిగ్రీ, ఎస్ కెజి యూనివర్సిటీలో ఎం.కాం, ఎంఫిల్, పిహెచ్ డి పూర్తిచేశారు. చదువు పూర్తయ్యాక 1982లో పాణ్యం కళాశాలలో కొంతకాలం లెక్చరర్ గా పనిచేశారు. అనంతరం గ్రూప్-1కు ఎంపికై నల్గొండ ఆర్డీఓగా, వరంగల్ ల్యాండ్ ప్రొటెక్షన్ అధికారిగా, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లో డిఆర్ డిఎ ప్రాజెక్టు డైరక్టర్ గా సేవలందించారు. ఐఎఎస్ గా పదోన్నతి పొందాక పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్‌గా, నిజామాబాద్, గుంటూరు జిల్లాల కలెక్టర్ గా, లేబర్ కమిషనర్ గా, పంచాయితీరాజ్ కమిషనర్ గా, సమాచార, పౌరసంబంధాల శాఖ కార్యదర్శిగా వివిధ హోదాల్లో పనిచేశారు. సీనియర్ అధికారిగా చంద్రబాబు గారి వద్ద పనిచేసిన తాను ఆయన ప్రోత్సాహంతోనే రాజకీయాల్లోకి వచ్చానని అంటున్న ప్రత్తిపాడు శాసనసభ్యుడు బూర్ల రామాంజనేయులు అంతరంగం ఆయన మాటల్లోనే...!

### చంద్రబాబు స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి!

నా సర్వీసులో ఎక్కువకాలం బాబుగారి వద్ద పనిచేయడంతో ఆయన పనితీరును దగ్గరగా చూశాను. పదవీవిరమణ తర్వాత ఆయన ప్రోత్సాహంతోనే రాజకీయాల్లోకి వచ్చాను. 2018లో రిటైర్ అయిన నాకు 2019లో కోడుమూరు నుంచి తొలిసారి ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. అప్పటి పరిస్థితుల కారణంగా ఓటమి పాలయ్యాను. తర్వాత పార్టీ ప్రతిపక్షంలో ఉండగా కేంద్ర కార్యాలయ హెచ్ఆర్ డి చైర్మన్ గా సేవలందించాను. 2024లో ప్రత్తిపాడు నుంచి బాబు గారు రెండోసారి నాకు అవకాశం ఇచ్చారు. రాష్ట్రంలోని ఎస్సీ రిజర్వ్ డ్ నియోజకవర్గాల్లో అత్యధికంగా 42వేల పైచిలుకు భారీ మెజారిటీతో విజయం సాధించాను. గత 18నెలలుగా నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తున్నాను.



### వైసిపిపాలన దళితులకు చీకటియుగం

అయిదేళ్ల వైసిపి పాలన దళితులకు చీకటియుగం లాంటిది. మాస్క్ అడిగినందుకు దళిత డాక్టర్ సుధాకర్ ను, మాస్క్ పెట్టుకోలేదని దళిత యువకుడి కిరణ్ ను పొట్టనబెట్టుకున్నారు. ఇసుక అక్రమాలపై ప్రశ్నించినందుకు తూర్పుగోదావరి సీతానగరంలో మరో యువకుడు వరప్రసాద్ కు పోలీస్ స్టేషన్ లోనే గుండుకొట్టించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను అత్యంత కిరాతకంగా హతమార్చి శవాన్ని డోర్ డెలివరీ చేశారు. జగన్ పాలనలో ఎంతోమంది దళితులను ఊచకోత కోశారు. దళితుల ఆస్తులు, మాన,ప్రాణాలకు రక్షణలేకుండా చేశారు. రాజధానిలో భూములిచ్చిన దళిత రైతులకు బేడీలు వేశారు. దళితులకు సంబంధించి 27 సంక్షేమ పథకాలను రద్దుచేశారు. స్వాతంత్రం వచ్చాక ఇంతటి దారుణమైన పరిస్థితులను అదివరకెన్నడూ చూడలేదు. ఆనాటి అరాచక పాలన నుంచి విముక్తిపొందాలని దళిత సమాజంగా బలంగా కోరుకుంది. దళితుల తిరుగుబాటు ఫలితంగానే గత ఎన్నికల్లో వైసిపి కేవలం 11సీట్లకు పరిమితమై ఘోరమైన ఓటమి పాలైంది.



**లీడర్ వాయిస్**

### కూటమిపాలనలో ఆర్థిక స్వావలంబన!

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక కేవలం దళితుల్లోనేగాక ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక స్వావలంబన కలిగింది. సూపర్ -6లో భాగంగా రూ.4వేల వృద్ధాప్య పెన్షన్, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయి. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి రూ.75వేల నుంచి లక్ష వరకు లబ్ధి కలిగింది. ప్రజలపై విద్యుత్ బిల్లుల భారం లేదు. అన్నక్యాంటీన్ల ద్వారా పేదల కడుపునిండుతోంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా అత్యధికంగా లబ్ధి పొందింది దళితులే. దళితల జీవన స్థితిగతుల్లో అనూహ్య మార్పులు వచ్చాయి. ప్రభుత్వ స్కూళ్లలో పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందుతోంది. మంత్రి లోకేష్ సారథ్యంలో కేవలం 150రోజుల్లో 16,347 టీచర్ పోస్టులను భర్తీచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దళితులు అన్నివిధాలా ఆనందంగా ఉన్నారు.

### అమరావతి దళితుల రాజధాని

అమరావతి రాజధాని కేవలం ఒకవర్గానికి చెందినది అని వైసిపి వారు తప్పుడు ప్రచారం చేస్తున్నారు.. వాస్తవానికి అమరావతి దళితుల రాజధాని. కోర్ క్యాపిటల్ ఎస్సీ రిజర్వ్ డ్ నియోజకవర్గమైన తాడికొండ పరిధిలో ఉంది. రాజధానికి కూతవేటు దూరంలో 6 ఎస్సీ రిజర్వ్ డ్ నియోజకవర్గాలు ఉన్నాయి. అమరావతి రాజధాని వల్ల మౌలిక సదుపాయాలు, ఉపాధి పరంగా అత్యధికంగా ప్రయోజనం పొందేది దళితులే. రాజధానికి భూములిచ్చిన దళితేతర రైతులకు ప్రభుత్వం అన్నివిధాలా న్యాయం చేస్తోంది. ప్రజా రాజధాని అమరావతి రాబోయే రోజుల్లో రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి గ్రోత్ ఇంజన్ లా పనిచేస్తుంది.

### ఎమర్జింగ్ లీడర్ నారా లోకేష్

నా 40ఏళ్ల ప్రజాజీవితంలో యువనేత నారా లోకేష్ మాదిరి మెరుపువేగంతో పనిచేసే చురుకైన నాయకుడ్ని ఇప్పటివరకు చూడలేదు. ప్రస్తుత రాజకీయాల్లో ఎమర్జింగ్ లీడర్ లోకేష్. ఆయన ఏ నిర?యం తీసుకున్నా అత్యంత ఖచ్చితత్వంతో అన్నికోణాల నుంచి ఆలోచించి తీసుకుంటారు. నిరీ?త సమయంలో అనుకున్న పని పూర్తిచేసి తీరుతారు. గతంలో లోకేష్ పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్నపుడు నేను పంచాయితీరాజ్ కమిషనర్ గా, కార్యదర్శిగా పనిచేశారు. రాష్ట్రంలో అదివరకెన్నడూ లేనివిధంగా ఆయన హయంలో 25వేల కి.మీ.ల సిమెంటు రోడ్లు, ప్రతి గ్రామంలో ఎల్ ఇడి వీధిదీపాలను ఏర్పాటుచేశారు. రాష్ట్రంలోనే ప్రప్రథమంగా నిమ్మకూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థకు శ్రీకారం చుట్టారు. కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖను ఛాలెంజ్ గా స్వీకరించి సంస్కరణలు చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యావ్యవస్థలో డిజిటల్ టెక్నాలజీని ప్రవేశపెడుతున్నారు. పదోతరగతిలో మెరుగైన ఫలితాల సాధన కోసం వందరోజుల క్రాష్ ప్రోగ్రామ్ అమలు చేస్తున్నారు. వికసిత్ భారత్ %--% 2047 లక్ష్యానికి అనుగుణంగా ప్రతిఇంటికి ఒక ఎంటర్ ప్రెన్యూర్ ను ఉండాలన్న తండ్రి చంద్రబాబు ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. తెలుగుదేశం పార్టీ యువనేత లోకేష్ ఓ వరం.

### ఇదివరకెన్నడూ లేనివిధంగా అభివృద్ధి!

నేను శాసనసభ్యుడిగా ఎన్నికయ్యాక గత 18నెలల్లో ఇదివరకెన్నడూ లేనివిధంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టాను. గత అయిదు దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న గుంటూరు ఛానల్ విస్తరణకు సిఎంగారి సహకారంతో రూ.400 కోట్లు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించి ల్యాండ్ ఎక్విజిషన్ పనులు కొనసాగుతున్నాయి. నియోజకవర్గ పరిధిలో రూ.165 కోట్లతో 250 ఎకరాల్లో ఎంఎస్ఎంఇ పార్కు మంజూరైంది. మరో రూ.10కోట్లతో ఇఎస్ ఐ హాస్పటల్ కూడా మంజూరు చేయించాను. 15ఏళ్ల క్రితం గుంటూరు కార్పొరేషన్ లో విలీనమైన 10 గ్రామాలకు తాగునీరు, డ్రైనేజి, రోడ్లు నిర్మాణం చేపట్టాం. ఇందుకోసం రూ.205కోట్లు మంజూరు కాగా, ఇప్పటికే రూ.165కోట్లు వెచ్చించాం. రైతులకు గోడౌన్ల కొరతను గుర్తించి కొత్తగా 7 గోదాములు నిర్మించాం. ఇప్పటికే నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులపై రూ.325కోట్లు ఖర్చుచేశాం, అమృత్ -2 పథకం కింద మరో రూ.325కోట్ల పనులు పైప్ లైన్ లో ఉన్నాయి. ప్రత్తిపాడుతోపాటు పరిసరాల్లోని 5 నియోజకవర్గాల పరిధిలో దీరకాలంగా పెండింగ్ లో ఉన్న నల్లమడ వాగు అభివృద్ధికి రూ.310 కోట్లు మంజూరు చేయించా. వచ్చే ఏడాది ఈ పనులుకూడా ప్రారంభిస్తాం. దీనివల్ల 60వేల ఎకరాలకు పైగా ముంపు బెడద తీరుతుంది. ఆర్ అండ్ బి, పంచాయితీరాజ్ రోడ్లను యుద్ధప్రతిపాదికన చేపట్టాం. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలకు మించి అభివృద్ధి పనులు చేపడుతున్నాం.





# జనవరి 10 లోపు గుంతల రహిత రోడ్లు

- యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేయాలి
- బిల్లుల అప్‌లోడ్‌తో కాంట్రాక్టర్లకు సహకరించాలి
- ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో రహదారులను సంక్రాంతి నాటికి గుంతల రహితంగా తీర్చిదిద్దాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఉమ్మడి కృష్ణా, పశ్చిమ, తూర్పుగోదావరి జిల్లాల ఆర్‌అండ్‌బీ శాఖ ఉన్నత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హాజ రైన అధికారులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. మూడు జిల్లాలలోని రహదారుల ప్రస్తుత పరిస్థితి, జరుగుతున్న పనుల పురోగతిపై ఆరా తీశారు. మూడు జిల్లాలలో ఉన్న మొత్తం 10,880 కి.మీ పొడవైన ఆర్‌అండ్‌బీ రహదారులను (రాష్ట్ర రహదారులు- 3,312 కి.మీ, జిల్లా ప్రధాన రహదారులు- 7,575 కి.మీ పూర్తిగా గుంతలు లేని విధంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ఎక్కడైనా గుంతలు ఏర్పడితే, వాటిని తప్పనిసరిగా 10 జనవరి 2026 లోపు పూర్తి చేయాలని సూచించారు. మూడు జిల్లాలలోని అన్ని ఆర్‌అండ్‌బీ రహదారులను సంక్రాంతి నాటికి గుంతల రహితంగా తీర్చిదిద్దాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో రహదారులు మెరుగుపడిన విషయంలో క్షేత్రస్థాయి ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరిగిన మాట వాస్తవం. గతంలో సీఎం చంద్రబాబు సైతం రాష్ట్రంలో రహదారుల పనుల పురోగతిపై పలు సందర్భాల్లో సంతృప్తి వ్యక్తం చేశారు. నేడు అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మరమ్మతులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. సంక్రాంతి తర్వాత రాష్ట్రంలో వెహికల్ మూమెంట్‌కు ఇబ్బంది లేకుండా.. ప్రజల సంతృప్తి స్థాయిలను పెంచే విధంగా రోడ్లను అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా 3 జిల్లాల్లోని రాష్ట్ర రహదారులు, జిల్లా, ఇతర రహదారుల అభివృద్ధి అప్‌గ్రేడేషన్ పనులు, వార్షిక నిర్వహణకు మంజూరైన అన్ని పనులను జూన్ 2026 నాటికి పూర్తి



చేయా లన్నారు. అన్ని పనుల బిల్లులను జనవరి లోపు అప్‌లోడ్ చేయాలని, కాంట్రాక్టర్లకు సహక రించి సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని సూచించారు. మొత్తం 1,775 కి.మీ రహదారులకు మంజూరైన పనులను జూన్ 2026 నాటికి పూర్తి చేస్తామని అధికారులు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రాష్ట్ర రహదా రులు, రాష్ట్ర హైవేల పనుల టెండర్ల కాలపరిమితిని ఒక వారంగా నిర్ణయించాలని ఇంజనీర్-ఇన్-చీఫ్ (ఆర్‌అండ్‌బీ) ప్రతిపాదించిన సూచనను మౌఖికంగా ఆమోదించా రు. గుంతల రహిత రహదా రుల పనులు, ఇతర పునరుద్ధరణ పనులకు సంబంధించిన అన్ని బిల్లులను విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. ఏవైనా సమస్యలు ఎదురైతే తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్‌డీసీ ఎండీ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్‌అండ్‌బీ శాఖ ఈఎన్‌సీ వివేకా నందరెడ్డి, మూడు జిల్లాల డీఈలు, ఈఈలు పాల్గొన్నారు.

# వైద్యారోగ్య రంగంలో పీపీపీతో 7 ప్రయోజనాలు

- ఆ అవకాశాలను రాష్ట్రాలు ఉపయోగించుకోవాలి
- కేంద్రంతో సమన్వయానికి ప్రత్యేక సెల్ పెట్టండి
- మూడేళ్లలో చేపట్టే ప్రాజెక్టులను రూపొందించాలి
- 30 నుంచి 40 శాతం కేంద్ర సాయం అందజేస్తాం
- ఆ విధానాన్ని ప్రోత్సహించేందుకు వయబిలిటీ ఫండింగ్
- మంత్రి సత్యకుమార్‌కు కేంద్ర ఆరోగ్య మంత్రి సుదీర్ఘ లేఖ

అమరావతి(చైతన్యరథం): ఇప్పటివరకు వివిధ రంగాల్లో మౌలిక సదుపాయాల విస్తృతికి భారీగా తోడ్పడిన పీపీపీ విధా నానికి వైద్యారోగ్య రంగంలో కూడా భారీ అవకాశాలున్నాయని, వాటిని విరివిగా వాడుకునేందుకు మూడేళ్లలో చేపట్టే ప్రణాళికలను శీఘ్రమే రూపొందించాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సూచించింది. ఈ మేరకు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు వివరణాత్మ కమైన లేఖ పంపారు. తాజాగా అందిన ఈ లేఖలో 2000 సంవత్సరం నుంచి వివిధ రంగాల్లో పీపీపీ ద్వారా సాధించిన విజయాలు, వైద్యారోగ్య రంగంలో ఈ విధానాన్ని అనుసరించా ల్సిన ఆవశ్యకతను కేంద్ర మంత్రి వివరించారు. ఈ దిశగా ఆయన వైద్యా రోగ్య రంగంలో పీపీపీ అమలుకు సంబంధించి న 5 పేజీల విధాన పత్రాన్ని పంపారు. రవాణా, రహదారులు, విమానా శ్రయాలు, నౌకాశ్రయాలు, ఇంధనం, పట్టణ మౌలిక సదుపా యాలకు సంబంధించి పీపీపీ ద్వారా సాధించిన సత్ఫలి తాలను నడ్డా వివరించారు.

**భారీ ఆర్థిక సహాయం**

వైద్యారోగ్య రంగంలో పీపీపీని ప్రోత్సహించేందుకు వయబిలి టీ గ్యాప్ ఫండింగ్(వీజీయఫ్) పథకం కింద వైద్యకళాశాలల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు మొత్తం ప్రాజె క్టు వ్యయంలో 60 శాతం సహాయం



అందుతుందని కేంద్ర మంత్రి నడ్డా తన లేఖలో పేర్కొన్నారు. పైలెట్ ప్రాజెక్టు వ్యయం లో మొత్తం ఖర్చులో 80 శాతం, మొదటి ఐదేళ్లకు నిర్వహణ వ్యయంలో 50 శాతం విజీయఫ్ లభిస్తుందని కూడా వివరిం చారు. విజీయఫ్ సహాయంలో కేంద్రం, రాష్ట్రాలు చెరి సగం భరిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు వైద్యారోగ్య రంగం లో పీపీపీ కింద చేపట్టే ప్రాజెక్టులకు 30 నుంచి 40 శాతం కేంద్ర సాయం అందుతుందని వెల్లడించారు.

**పీపీపీతో ప్రయోజనాలివే: లేఖలో నడ్డా**

పీపీపీ విధానంలో ప్రభుత్వ రంగానికి ప్రైవేట్ భాగస్వా మ్యంతో వచ్చే నిపుణత, సృజనాత్మకత(ఇన్నొవేషన్), నిధుల సమీకరణ వలన విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని నడ్డా తన లేఖలో పేర్కొన్నారు. బాధ్యతలు, రిస్క్‌లను పంచుకోవడం పీపీపీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పీపీపీ విధానంతో కలిగే 7 రకాల ప్రయోజనాలను నడ్డా తన లేఖలో వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంయుక్త పెట్టుబడులతో ఆరోగ్య రంగంలో మౌలి క వసతులు భారీగా విస్తరిస్తాయని, సేవల నాణ్యత పెరుగు తుందని, సృజనాత్మకతకు లభించే తోడ్పాటుతో ప్రస్తుతమున్న సదుపాయాలు సమర్థవంతంగా వినియోగించబడతాయని వివ రించారు. వీటితో పాటు మౌలిక వసతులు, సేవల నాణ్యత పెరిగి ప్రజలకు అందుబాటులోకొస్తాయని, రిస్క్‌ను పంచుకోవడం ద్వారా ప్రాజెక్టుల స్థిరాభివృద్ధి జరుగుతుందని, జవాబుదారి తనంతో పాటు పారదర్శకత మెరుగుపడుందని, అంతిమంగా నాణ్యతతో కూడిన, వేగవంతమైన సేవలు రోగులకు లభిస్తాయ ని తెలిపారు.

**పీపీపీతో ఇప్పటివరకు..ఇకముందు..**

పీపీపీ వినియోగం, వైద్య కళాశాలల స్థాపన, ఆసుపత్రుల అభివృద్ధి, రోగ నిర్ధారణ సేవలు, సంచార వైద్య సేవలు, డయాలసిస్ సేవలను అందించడంతో ప్రారంభమైందని కేంద్ర మంత్రి నడ్డా తన లేఖలో వివరించారు. ఇప్పటి వరకు రూ.2,000 కోట్ల వ్యయంతో కూడిన ప్రాజెక్టులను విజియఫ్ పథకం కింద ఆమోదించడం జరిగిందని ఆయన తెలిపారు. 20 రాష్ట్రాల్లో 919 డయాలసిస్ సెంటర్లు పీపీపీ పద్ధతిలో నడుస్తున్నాయని తెలిపారు. ఈ అనుభవంతో 2025-26 కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాలు మూడేళ్ల కాలంలో చేపట్టదలిచే పీపీపీ ప్రాజెక్టులను సిద్ధం చేయాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదించినట్లు నడ్డా గుర్తు చేశారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా వైద్య కళాశాలల స్థాపన, ఆసుపత్రుల ఆధునికీకరణ, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు నాణ్యతో కూడిన క్లినికల్, నాన్-క్లినికల్ సేవలు అందించడం, సాంకేతికత ఆధారిత పరిష్కారాలు చూపడం, టెలీ రేడియాలజీ సేవల విస్తృతి, డేటా ఆధారిత నిర్ణయ శక్తి పెంపు, డయాగ్నోస్టిక్ సేవల పెంపునకు పీపీపీ ఎంతో ఉపయోగపడుతుందని నడ్డా వివరించారు. వైద్య రంగంలో విస్తృతంగా ఆవిష్కృతమవుతున్న పీపీపీ అవకాశాలను అందిపు చ్చుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికల రూపకల్ప నకు, కేంద్రంతో సమన్వయానికి ఒక ప్రత్యేక పీపీపీ సెల్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. పీపీపీ ప్రాజెక్టుల అమలుపై రాష్ట్ర మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు.

**కేంద్ర సహాయాన్ని కోరిన మంత్రి సత్యకుమార్**

పీపీపీ విధానాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ రాష్ట్రానికి సలహాలు, సహాయం అందించ డానికి చొరవ తీసుకున్న కేంద్ర మంత్రి నడ్డాకు సత్యకుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలుపుతూ లేఖ రాశారు. రాష్ట్రంలో పీపీపీ విధానంలో 10 వైద్య కళాశాలలను అభివృద్ధి చేసే దిశగా కూటమి ప్రభుత్వ ప్రయత్నాలను వివరించి కేంద్ర సహాయాన్ని కోరారు.

## గిరిజన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

## వారి కల సాకారం చేయడమే సీఎం లక్ష్యం


- గత ప్రభుత్వ బకాయిలు కూడా చెల్లించాం
- ఈ ఆర్థిక సంవత్సరానికి రూ.100 కోట్లు
- స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి



అమరావతి (చైతన్యరథం): గిరిజన విద్యను ప్రోత్సహిస్తూ పాఠశాలలు, హాస్టళ్లలో మౌలిక సదుపాయాలు, వైద్య సౌకర్యా లు, పౌష్టికాహారం అందిస్తూ వారి కలను సాకారం చేసేలా విశ్వాసాన్ని కలిగించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమ ని స్త్రీశిశు సంక్షేమ మంత్రి సంధ్యారాణి తెలిపారు. గిరిజన విద్యార్థులకు సంబంధించిన పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌ల విషయంలో గత ప్రభుత్వ కాలంలో పెండింగ్‌లో ఉన్న బకాయి లను కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించింది. అర్హులైన ప్రతి విద్యార్థికి న్యాయం చేకూరేలా నిధుల విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 2023-24 విద్యాసంవత్సరంలో గత ప్రభుత్వం కేవలం రూ.18.67 కోట్లు మాత్రమే విడుదల చేయగా, పెండింగ్‌లో ఉన్న మూడు త్రైమాసికాలకు (3 క్వార్టర్స్) రూ.71.67 కోట్లు 69,227 మంది విద్యార్థులకు కూటమి ప్రభుత్వం విడుదల చేసి నేరుగా విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేశాం. 2024-25 విద్యాసంవత్సరం స్కాలర్‌షిప్ నిధుల కింద ఆర్‌టీఎఫ్ రూ.85.67 కోట్లు కళాశాలల ఖాతాల్లోకి, ఎంటీఎఫ్ రూ.9.11 కోట్లు విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి మొత్తం 42,203 మంది విద్యార్థులకు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరం ప్రస్తుతం అర్హులైన విద్యార్థులకు నిధుల విడుదల జరుగుతోంది.. ఇప్పటివరకు మొత్తం రూ.100.93 కోట్లు విడుదల చేసి 59,297 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ ప్రక్రియ ద్వారా గిరిజన విద్యార్థులు భయం లేకుండా చదువు కొనసాగించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో కూడా సమయానుకూలంగా స్కాలర్‌షిప్‌లు విడుదల చేస్తామని స్పష్టం చేశారు.

## క్రీస్తు బోధనలు అనుసరణీయం

*రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్*



అమరావతి(చైతన్యరథం): క్రైస్తవ సోదరులకు మంత్రి అనగాని సత్యప్రసాద్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజానికి ప్రేమ, శాంతి కరుణ, సేవ అనే శాశ్వత విలువలను అందించిన యేసు క్రీస్తు బోధనలు ఎప్పటికీ అనుసరణీయం. క్రిస్మస్ కానుకగా పాస్టర్లకు గౌరవ వేతనం రూ.51 కోట్లు విడుదల చేశాం. ఉమ్మడి రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా పాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదే. జెరూసలెం వెళ్లే క్రైస్తవులకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తోంది. క్రిస్టియన్ హైటీ నిర్వహణకు గత వైసీపీ ప్రభుత్వం జిల్లాకు కేవలం రూ.30 వేలు ఇస్తే నేడు కూటమి ప్రభుత్వం రూ.2 లక్షలు ఇచ్చింది. కూటమి ప్రభుత్వ పాలనలోనే క్రైస్తవులకు పూర్తిస్థా యి రక్షణ, సంక్షేమం అందుతుంది. అన్ని మతాల గౌరవం, అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

# 22-ఏ భూములపై నేడు మెగా గ్రీవెన్స్‌సెల్

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'మీ చేతికి.. మీ భూమి' కార్యక్రమం
- ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా అధికార యంత్రాంగం
- జిల్లాలో అర్హులైన రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపు



శ్రీకాకుళం (చైతన్యరథం): గత వైసీపీ పాలకుల తప్పిదాల వల్ల 22-ఏ జాబితాలోకి వెళ్లిన భూముల విషయంలో బాధితులకు తప్పకుండా న్యాయం చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఈ నెల 26 ఉదయం 9.30 గంటలకు శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో 'మీ చేతికి.. మీ భూమి - 22-ఏ భూస్వేచ్ఛ' పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. రెవెన్యూ అధికారులందరూ అందుబాటులో ఉంటారని ,నిషేధిత భూముల అంశంపై రైతులు, భూ యజమానులు తమ విజ్ఞాపనలను సమర్పించుకోవచ్చని సూచించారు. వాటిని రెవెన్యూ అధికారులు పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటారని మంత్రి తెలిపారు. 22-ఏ జాబితాలోని భూముల అంశాన్ని ఇప్పటికే క్యాబినెట్‌లో చర్చించామని, అందుకు అనుగుణంగానే ఈ భూస్వేచ్ఛ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం భూముల రీ-సర్వే పేరుతో భూ రికార్డులను అస్తవ్యస్తం చేసిందని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. భూ యజమానులను ఇబ్బంది పెట్టి, వారి భూములను లాక్కోవడానికి అక్రమంగా 22-ఏ కిందకు మార్చారని ఆరోపించారు. ఆ అవ్యవస్థను సరిచేసి, ప్రజల అభ్యంతరాలను స్వీకరించి, భూ రికార్డుల్లో పారదర్శకత తీసుకురావడమే ఈ ప్రత్యేక డ్రైవ్ లక్ష్యమని వివరించారు. అన్ని నిబంధనల మేరకు ఉండి కూడా గత పాలకుల తప్పిదాల కారణంగా 22-ఏ, 22-1ఏ, 22-1బీ, 22-1సీ, 22-1డీ జాబితాల్లో చేరిన భూముల వివరాలను తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా మూడు రెవెన్యూ డివిజన్లకు చెందిన ఆర్డీఓలు, అన్ని స్థాయిల రెవెన్యూ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇప్పటికే అధికారులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారని వెల్లడించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులైన రైతులు, భూ యజమానులు సద్వినియోగం చేసుకుని తమ భూముల సమస్యలకు పరిష్కారం పొందాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కోరారు.

## సీఎం చంద్రబాబు నాయకత్వంలో

# క్రైస్తవ సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టీకరణ
- విశాఖలోని ట్రినిటీ లూథరన్ చర్చ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- ముఖ్య అతిథిగా పాల్గొన్న స్పీకర్ అయ్యన్న



విశాఖపట్నం (చైతన్యరథం): క్రిస్మస్ అనేది కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది ప్రేమ, క్షమ, త్యాగం, సేవ అనే విలువలను మన జీవితాల్లో నాటే మహా పర్వదినమని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. విశాఖపట్నం, సూర్యాబాగ్ ప్రాంతంలోని ట్రినిటీ లూథరన్ చర్చ్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చర్చ్ పెద్దలు, పాస్టర్లు స్పీకర్‌ను సాదరంగా ఆహ్వానించారు.

అనంతరం జరిగిన కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏసుక్రీస్తు జననం రాజమహల్ లోనో, బంగారు భవనాల్లోనో జరగలేదని, సామాన్యుల మధ్య పశువుల పాకలో ఆయన జన్మించడం ద్వారా అహంకారం కంటే 'వినయం' గొప్పదని ప్రపంచానికి చాటిచెప్పారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవుల అభివృద్ధికి, చర్చిల నిర్మాణానికి, పండుగ కానుకలు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పీకర్ హామీ ఇచ్చారు. ఈ క్రిస్మస్, రాబోయే నూతన సంవత్సరం ప్రతి ఇంటా కొత్త వెలుగులు నింపాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో వాక్యం అందించడానికి వచ్చిన డాక్టర్ ఎన్. జేసు రత్నకుమార్, చర్చ్ పాస్టర్లు, కన్వీనర్ సుష్ బాబు, కో-కన్వీనర్ వి.ఎన్. మూర్తి, అడ్-హాక్ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.

# రైతుగా మారిన మంత్రి నిమ్మల

### - కాస్త విరామం దొరకడంతో పార పట్టిన వైనం





పాలకొల్లు (చైతన్యరథం): రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు రైతుగా మారారు. నిత్యం ప్రజలతో మమేకమవుతూ, శాఖాపరమైన పనులు, పార్టీ బాధ్యతలతో రోజుకు 18 గంటల పాటు అహర్నిశలు కష్టపడే మంత్రి రామానాయుడు కొద్దిపాటి తీరిక లభించినప్పుడల్లా తనకు అత్యంత ఇష్టమైన వ్యవసాయ పనుల్లో నిమగ్నం అవుతారు. ఈ క్రమంలో క్రిస్మస్ సందర్భంగా లభించిన స్వల్ప సెలవును సద్వినియోగం చేసుకుని ఆయన తన సొంతూరు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం ఆగర్తిపాలెంలో ఉన్న పొలానికి వెళ్లారు. ట్రాక్టర్‌తో దుక్కు దున్ని, గట్టు లంకలు వేస్తూ స్వయంగా వ్యవసాయ పనులు చేశారు. ఈ అనుభవం తనకు ఎంతో తృప్తిని, ఆనందాన్ని కలిగించిందని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే అయినా, మంత్రి అయినా తీరిక దొరికినప్పుడు ఒక గంటైనా, ఒక పూటైనా వ్యవసాయ పనులు చేస్తే రైతు కష్టం, వ్యవసాయ విలువ నిజంగా అర్థమవుతుందని అని మంత్రి అభిప్రాయపడ్డారు. చిన్నప్పటి నుంచీ తండ్రి వద్ద నేర్చుకున్న వ్యవసాయ పనులను, అవకాశం దొరికిన ప్రతిసారి చేస్తూ అన్నం పెట్టే అన్నదాత కృషిలో తానూ భాగస్వామిగా ఉండడం వ్యక్తిగతంగా ఎంతో సంతృప్తిని ఇస్తుందని డాక్టర్ నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# ఐసీస్ ఉగ్రవాదుల్లా వైసీపీ సైకోల ప్రవర్తన

- కిలో కేక్ కటింగ్‌కు తల్వార్లు, వేటకత్తులా?
- గర్భిణిపై దాడి చేసిన వాడు మీ పార్టీ వాడు కాదా?
- ఆమె భర్త ఫిర్యాదు చేసేదాకా ఎందుకు స్పందించలేదు
- వెపన్స్ యాక్ట్ గురించి పొన్నవోలుకు తెలుసా?
- ఉన్మాది జగన్‌కుటా కార్యకర్తలు దూరంగా ఉండాలి
- మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు



మంగళగిరి(చైతన్యరథం): వేట కత్తులతో జగన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు చేస్తూ వైసీపీ సైకోలు రెచ్చిపోతున్నారని మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు మండిపడ్డారు. గురువారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించా రు. ఎవరైనా పుట్టినరోజు వేడుకలు రక్తదానాలు లేదా సేవా కార్య క్రమాలతో నిర్వహిస్తారు.. కానీ వేట కత్తులు, తల్వార్లతో వైసీపీ సైకోలు చేస్తున్నారు. కత్తులు, తల్వార్లతో పుట్టిన రోజులేంటి? సైకో జగన్ పుట్టినరోజు నాడు రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలు అరాచకం చేశారు. ఐసీస్ ఉగ్రవాదుల మనస్తత్వం జగన్ అభిమానులకు ఉంది. నాలుగు, ఐదు అడుగుల కత్తులతో కేకులు కట్ చేయడం ఏంటి. సమాజాన్ని ఏం చేయాలని వైసీపీ సైకోలు కత్తులతో వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా వైసీపీ సైకోలు వ్యవహరిస్తున్నారు. మాజీ ఏజీ పొన్నవోలు సుధా కర్ మీడియా ముందుకొచ్చి గావు కేకలు పెడుతున్నారు. వెపన్స్ యాక్ట్ గురించి అసలు పొన్నవోలుకు తెలుసా? ఆర్మ్స్ యాక్ట్ ప్రకారం వైసీపీ సైకోలపై కేసు పెట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### కిలో కేక్ కటింగ్‌కు నాలుగు అడుగుల కత్తులా?

జగన్ పుట్టినరోజు వేడుకల్లా కాకుండా అల్లర్లు ప్రేరేపించేలా వైసీపీ సైకోలు వేట కత్తులు, తల్వార్లతో వీరంగం సృష్టిస్తున్నారు. ఆ రోజు అమరావతి ఉద్యమంలో మహిళలపై దాడి చేశారు. నేడు టపాసులు కాల్చవద్దని చెబితే గర్భవతి అని కూడా చూడకుండా వైసీపీ సైకో అజయ్ దాడి చేశాడు. పోలీసులు వాడికి బుద్ధి చెబితే..వాడు మా పార్టీకి చెందిన వాడు కాదని వైసీపీ అంటోంది. మరీ ఎందుకు పోలీస్ కంప్లైంట్ ఇవ్వలేదు. మీ పార్టీ వాడు కాకపోతే జగన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకల్లో వాడెందుకు పాల్గొన్నా డు. ఆమె భర్త కంప్లైంట్ చేసేదాకా వైసీపీ ఎందుకు స్పందించ లేదో సమాధానం చెప్పాలి. గొర్రెను చంపి ఆ రక్తంతో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి అభిషేకం చేస్తున్నారు. దీన్ని ఎవరు ఖండించడం లేదు? వైసీపీలో ఉన్న వాళ్లంతా ఉన్మాదులు. అరాచ కాలు చేయడం.. మేం చేయలేదని చెప్పడం వైసీపీకే చెల్లింది. వివేకా హత్య కేసును చంద్రబాబుపై అభియోగం మోపావ్. జగన్‌రెడ్డి తాను చేసి ఇతరులపై నెట్టడం ఆయనకే చెల్లింది. ఐసీస్ మాదిరి ఉన్మాదుల్లా జగన్‌రెడ్డి సైకోలు వ్యవహరిస్తున్నారు. జగన్ ఏమైనా ఊరి దేవతా బలివ్వడానికి? జనాన్ని భయపెట్టాడు కాబట్టే జగన్‌రెడ్డికి ప్రజలు 11 సీట్లు ఇచ్చి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వ కుండా బుద్ధి చెప్పారు. ప్రజలు భయపడేలా వైసీపీ సైకోలు రోడ్లపై ఉన్మాదం చేస్తున్నారని మండిపడ్డారు.

### 11 సీట్లు దేవుడు రాసిన స్క్రిప్ట్

జగన్ చేసిన అవినీతికి దేవుడు రాసిన స్క్రిప్ట్ ప్రకారం 11 సీట్లకు పరిమితం చేశారు. అమరావతిలో మహిళపై దాడి చేయిం చావ్. నేడు గర్భిణిపై దాడి చేయించావ్. తల్లి, చెల్లిని ఇంట్లో నుంచి గెంటేసిన వాడికి స్త్రీ విలువ ఏం తెలుస్తుంది? రాష్ట్రాన్ని 25 ఏళ్లు వెనక్కి తీసుకెళ్లిన దుర్మార్గుడు జగన్. మనుషులను చంపించ డంలో ఉన్మాది. అందుకే ఆ పార్టీకి 11 సీట్లు ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేయడం లేదు. చట్టం తన పని తాను చేసుకుపోతుంది. చంద్రబాబు ఏనుగు అయితే జగన్ చిట్టెలుక. అర్ధరాత్రి ఒంటి గంటకు టాపాసులు కాల్చుతూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న ఉన్మాదులు వైసీపీ సైకోలు. జగన్ అధికారంలో ఉండగా ఇలాంటి జన్మదిన వేడుకలు నిర్వహించలేదు. పదవి పోయిందని క్రూరత్వంలో ఇలాంటి జన్మది న వేడుకలు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం తలుచుకుంటే వైసీపీ కార్యకర్తలు బయటికి కూడా రాలేరు. కానీ ప్రభుత్వం ఆ పని చేయదు. జగన్ ఎలుకతో సమానం.. తొక్కితే పాతాళానికి పోతా డు. ఆయన, ఆ పార్టీ కార్యకర్తలు టీడీపీ క్యాడర్ వెంట్రుకలు కూడా పీకలేరని హితవుపలికారు.

### చంద్రబాబు కేసుల్లో ఆధారాలు లేవని హైకోర్టే చెప్పింది

చంద్రబాబుపై కావాలనే తప్పుడు కేసులు పెట్టావ్. హైకోర్టే స్పష్టంగా ఆధారాలు లేవంటూ చెప్పింది. ఐదేళ్లు సీఎంగా ఉండి హూ కిల్డ్ బాబాయ్ వివేకా అంటే సమాధానం చెప్పలేదు.. వివేకా హత్య ఎలా జరిగింది.. ఎవరు చేశారో జగన్‌కు తెలుసు. విశాఖలో కోడికత్తి డ్రామా ఆడి హైదరాబాద్‌కు వెళ్లి ట్రీట్‌మెంట్ చేయించు కున్నావ్. అదే పోలీసులపై దౌర్జన్య పూరితంగా మాట్లా డుతున్నా వ్. 2029లో నువ్వు వచ్చేది లేదు.. సచ్చేది లేదు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను నాశనం చేశావ్. రాష్ట్రానికి అనేక సమస్యలు సృష్టించి వెళ్లావు. నీలాంటి ఉన్మాది కోసం ఆలోచించుకుంటూ కూర్చుంటే రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుంది. పెట్టుబడులు తీసుకురావాలి, యువతకు ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో చంద్రబాబు, లోకేష్‌లు పనిచేస్తున్నారు. జగన్, సకల శాఖ మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్మాదులను కట్టడి చేయాలి. పోలీసులు కూడా ముందస్తుగానే ఇలాంటి చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలి. జగన్ వద్ద రూ.43 వేల కోట్ల ఆస్తులు ఉన్నాయి. ఇక్కడ కాకపోతే బెంగుళూరు, ఇంగ్లాండ్‌కు వెళ్లిపోతాడు. కానీ కార్యకర్తలు ఇక్కడే ఉండాలి..వారి

# నవతి పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

• ప్రత్యేక డిపాజిట్ పథకాన్ని ప్రారంభించిన మంత్రి కె.అచ్చెన్నాయుడు



నిమ్మాడ (చైతన్యరథం): ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్ (డీసీసీబీ) స్థాపించి 89 సంవత్సరాలు పూర్తి చేసుకుని 90 సంవత్సరంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా నూతనంగా ప్రవేశపెట్టిన 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం'ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ఈ పథకాన్ని గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 900 రోజుల కాలపరిమితితో అమలు చేయనున్న ఈ పథకంలో సీనియర్ సిటిజన్లకు 9 శాతం, ఇతరులకు 8.5 శాతం వడ్డీ చెల్లించనున్నట్లు బ్యాంకు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, డీసీసీబీ 89 సంవత్సరాలుగా ఖాతాదారులకు విశ్వసనీయ సేవలు అందించడం అభినందనీయమన్నారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని,రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధనలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. 89 సంవత్సరాల సుదీర్ఘ సేవల అనుభవంతో డీసీసీబీ ఖాతాదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ, 'నవతి ప్రత్యేక డిపాజిట్ పథకం' ద్వారా ప్రజలకు అధిక వడ్డీ రేటుతో మేలు చేస్తోందని. సీనియర్ సిటిజన్లకు 9 శాతం వడ్డీ అందించడం అభినందనీయమైన విషయమన్నారు .రైతులు, ప్రజలు ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకింగ్ సేవలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా అందేలా ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని. రైతులకు రుణాల మంజూరులో ఎలాంటి ఆలస్యం లేకుండా బ్యాంకులు బాధ్యతతో పనిచేయాలి సూచించారు. కార్యక్రమంలో డీసీసీబీ ఛైర్మన్ ఎస్. సూర్యనారాయణ, బ్యాంక్ ఉద్యోగులు సత్యన్నారాయణ, వరప్రసాద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# రెట్టింపు ఉత్సాహంతో ప్రజల కోసం పనిచేయండి



చీపురుపల్లి (చైతన్యరథం): రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు రానున్న రోజుల్లో రెట్టింపు ఉత్సాహంతో ప్రజల కోసం పనిచేయాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు పిలుపునిచ్చారు. విజయనగరం పార్లమెంటరీ ఉపాధ్యక్షులుగా నియమితులైన వెంపడాపు రమణమూర్తి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ముల్లు రమాదేవి తదితరులు గురువారం కిమిడి కళావెంకట్రావును ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళావెంకట్రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతోందన్నారు. రాష్ట్ర అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో నూతన నాయకత్వం చురుకైన పాత్ర పోషించాలని కోరారు. తమపై నమ్మకం ఉంచి పదవులు అప్పగించిన అధిష్ఠానానికి, సహకరించిన ఎమ్మెల్యే కళావెంకట్రావుకు రమణమూర్తి, రమాదేవి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్‌పై ఆందోళన వద్దు... సకాలంలో గుర్తిస్తే తగ్గిపోతుందంటున్న వైద్యులు




స్క్రబ్ టైఫస్! ఈ జ్వరంతో రాష్ట్రంలో ఇప్పటివరకు 20 మంది చనిపోయారు. కలకలం రేపుతున్న ఈ జ్వరంపై ఆందోళన వద్దని వైద్యులు చెబుతున్నారు. సకాలంలో గుర్తించి చికిత్స తీసుకుంటే సాధారణ జ్వరంలానే తగ్గిపోతుందని స్పష్టం చేస్తున్నారు. మృతి చెందిన వారిలో దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్న వారే అధికంగా ఉన్నారని, దీని గురించి భయపడాల్సిన అవసరం లేదని వైద్యులు భరోసా ఇస్తున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా స్క్రబ్ టైఫస్ లక్షణాలతో కేసులు నమోదు అవుతున్నాయి. చిగ్గర్ అనే చిన్న పురుగు కుట్టడం వల్ల శరీరంపై నల్ల పొక్కు వస్తుంది. పురుగు కుట్టిన వారం రోజుల్లో చలిజ్వరం, ఒళ్లు నొప్పులు, తలనొప్పి లక్షణాలు ఉంటాయి. ఈ లక్షణాలతో శరీరంపై నల్లని పొక్కు ఉంటే స్క్రబ్ టైఫస్‌గా నిర్ధరించుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు. శరీరంపై ఎలాంటి మచ్చ లేకుండా ఈ లక్షణాలు కనిపిస్తే ఎలైసా పరీక్ష నిర్వహించి స్క్రబ్ టైఫస్‌ను తెలుసుకోవచ్చు. ఈ జ్వరంతో రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 20 మృతి చెందారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఈనెల 23న బాపట్లలో ఒకరు, కాకినాడలో ఒకరు టైఫస్ లక్షణాలతో మృతి చెందారు. గత 4 దశాబ్దాలుగా: స్క్రబ్ టైఫస్ తరహా జ్వరాలు గత 40 ఏళ్లుగా వస్తున్నాయని వైద్యులు చెబుతున్నారు. గత రెండు ఏళ్గా ఈ కేసుల సంఖ్య కొంత పెరిగిందంటున్నారు. టైఫస్ జ్వరాన్ని ముందుగానే గుర్తించి చికిత్స తీసుకుంటే త్వరగా నయమవుతుందని వైద్యులు అంటున్నారు. జ్వరాన్ని గుర్తించకుంటే ఇతర అవయవాలపై ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, పీహెచ్‌సీ కేంద్రాల్లో స్క్రబ్ టైఫస్ పరీక్ష కిట్లను అందుబాటులో ఉంచామని వైద్యాధికారులు తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే వైద్య పరీక్షలు చేయించుకుని చికిత్స తీసుకుంటే ఎలాంటి దుష్ప్రభావం ఉండదని వైద్యులు సూచిస్తున్నారు. దీనిపై ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు.

# టీడీపీ నూతన కార్యవర్గానికి ఎంపీ శ్రీభరత్ శుభాకాంక్షలు



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ లోక్‌సభ నియోజకవర్గ టీడీపీ నూతన కార్యవర్గానికి విశాఖ ఎంపీ శ్రీభరత్ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధిష్ఠానం నూతన కమిటీని ప్రకటించిన తర్వాత తొలిసారి ఎంపీని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి వీరంతా కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖ ఉత్తర నియోజవర్గం నుంచి పదవులు పొందిన వారిలో పార్టీ ఉపాధ్యక్షుడు కోటా నరేష్, కార్యనిర్వాహక కార్యదర్శి కొల్లి ఏడుకొండలు, ఆఫీస్ కార్యదర్శి బందారు అప్పారావు, అధికార ప్రతినిధులు పిలకా శ్రీదేవి, షేక్ బాజ్జీ ఉన్నారు. ఎంపీ శ్రీభరత్ మాట్లాడుతూ... పార్టీ అధిష్ఠానం అప్పగించిన బాధ్యతను సమర్థంగా నెరవేర్చాలని తెలిపారు. ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిలా సేవలందించాలని ఎంపీ పిలుపునిచ్చారు.

# తెలుగు రాష్ట్రాల్లో సింగిల్ డిజిట్‌కే పడిపోతున్న ఉష్ణోగ్రతలు

అమ్మో చలి.. స్వెట్టర్లు ఆగడం లేదు. బ్లాంకెట్లు, దుప్పట్లు కప్పుకున్నా.. వణుకు తగ్గట్లేదు. తెలుగు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పడిపోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఒక రోజు కాదు, రెండు రోజులు కాదు. రెండు వారాలుగా తెలుగు రాష్ట్రాలపై చలి పంజా విసురుతోంది. తీవ్రమైన చలితో పాటు విపరీతంగా కురుస్తోన్న మంచు.. వెన్నులో వణుకు పుట్టిస్తోంది. ఉదయం 8 కాదు కదా.. 10 గంటలైనా బయటకు రాలేని పరిస్థితి. డిసెంబర్ మొదటి నుంచీ తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. ముమ్మందు టెంపరేచర్స్ అత్యంత కనిష్టానికి పడిపోయే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. వచ్చే 4 రోజులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని, జాగ్రత్తగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం.. తెలంగాణ రాష్ట్రంలో క్రింది స్థాయి గాలులు ప్రధానముగా తూర్పు, ఈశాన్య దిశ నుండి వీస్తున్నవి.. దీని ప్రభావంతో ఈరోజు, రేపు మరియు ఎల్లుండి రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3°C నుండి 4°C తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. అమరావతి వాతావరణ కేంద్రం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ - యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఈశాన్య దిశగా గాలులు వీస్తున్నాయి. వీటి ఫలితంగా రాష్ట్రంలో రాగల మూడు రోజుల వరకు వాతావరణ సూచనలు ఈ కింది విధంగా ఉన్నాయి. ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం, దక్షిణ కోస్తాలలో గురువారం, శుక్రవారం, శనివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశము ఉంది. రాయలసీమలో గురువారం, శుక్రవారం, శనివారం పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. రాగల 2 రోజుల్లో కోస్తా ఆంధ్రప్రదేశ్, యానం, రాయలసీమలో కనిష్ట ఉష్ణోగ్రతలు ఒకటి లేదా రెండు చోట్ల సాధారణము కంటే 2-4 డిగ్రీల సెంటీగ్రేడ్ తక్కువగా నమోదయ్యే అవకాశముంది. ఆ తర్వాత పెద్దగా మార్పు ఉండదు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న... ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట (చైతన్యరథం): శుక్రవారం నరసన్నపేట పట్టణంలో నారాయణ స్కూల్ ప్రక్కన ఉన్న చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి మాట్లాడుతూ... క్రిస్మస్ పండుగ ప్రేమ, క్షమ, త్యాగం, సేవ భావాలకు ప్రతీక అని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు మానవాళికి శాంతి, సౌభ్రాతృత్వం మార్గాన్ని చూపుతాయని పేర్కొన్నారు. అన్ని మతాలు సమానమే అనే భావనతో ప్రతి ఒక్కరూ ఐక్యతతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమాన గౌరవం ఇస్తూ ప్రజల మధ్య సహృదయం వాతావరణం పెంపొందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు, సంఘ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రైస్తవ సోదర సోదరీమణులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద వితంతు మహిళలకు చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): నియోజకవర్గంలోని కొత్తూరు మండలం, కురిగాం గ్రామంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా గ్రామానికి చెందిన చింతాడ తేజ మోహన్ నిర్వహించిన పేద వితంతు మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వితంతు మహిళలకు చీరలను పంపిణీ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగల వేళ పేద కుటుంబాలకు సహాయం చేయడం మానవత్వానికి నిదర్శనమని, అన్ని వర్గాల ప్రజలు పరస్పరం ప్రేమాభిమానాలతో మెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట)

చైతన్యరథం

# గ్రేటర్ విజయవాడను ఏర్పాటు చేయండి

◆ సీఎం చంద్రబాబుకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ వినతి... సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి



విజయవాడ (చైతన్యరథం): విజయవాడ సుస్థిర, ప్రణాళికబద్ధమైన అభివృద్ధికి విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిని విస్తరించి గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చేయడం అత్యవసరమని సీఎం చంద్రబాబునాయుడుకు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సచివాలయంలో వీరివురు సీఎం చంద్రబాబును కలిసి ప్రతిపాదనలు అందజేశారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న గ్రేటర్ విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. నగర పరిసరాల్లోని 75 గ్రామాలు విలీనమై గ్రేటర్ విజయవాడ కార్పొరేషన్ ఏర్పాటు జరిగితే పారిశ్రామిక కారిడార్లు, ఐటీ పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లు, పర్యాటక పెట్టుబడులకు మరింత ప్రోత్సాహం లభించి, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని మరియు సమగ్ర నీటి సరఫరా, వరద నియంత్రణ చర్యలు సమర్థవంతంగా అమలు చేయటానికి అవకాశం వుంటుందని వివరించారు. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా- కృష్ణా జిల్లా మధ్య ఉన్న పరిపాలనా విభజన వల్ల పోలీస్, రవాణా, శాంతి భద్రతలు, విమానాశ్రయ పరిపాలన వంటి అంశాల్లో తలెత్తుతున్న ప్రోటోకాల్ ఇబ్బందులకు ఒక పరిష్కారం లభిస్తుందన్నారు. విజయవాడ నగర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ఎంపీ కేశినేని శివనాథ్ చేసిన ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

# చిరు వ్యాపారులకు అండగా బోడే ప్రసాద్

◆ నియోజకవర్గంలోని పలు గ్రామలకు చెందిన పేదలకు 16 తోపుడుబండ్లు పంపిణీ



పెడన (చైతన్యరథం): చిరు వ్యాపారులకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అండగా నిలుస్తున్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన పేదలకు 16 తోపుడు బండ్లను గురువారం పంపిణీ చేశారు. శుక్రవారం పెనమలూరులోని టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ యువనాయకులు బోడే వెంకట్రామ్ ఆధ్వర్యంలో తోపుడు బండ్లు పంపిణీ చేశారు. చిరు వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తుందని, వాటిని కూడా ఉపయోగించుకుని లబ్ధి పొందాలని కోరారు. వడ్డీ వ్యాపారుల చేతుల్లో చిక్కుకొని బతుకులు బుగ్గిపాలు చేసుకుంటున్న చిరువ్యాపారులకు ఆర్థికంగా తోడ్పాటునందించేందుకు బోడే ప్రసాద్ ఈ తోపుడు బండ్లు పంపిణీ చేయించారని యువనాయకులు బోడే వెంకట్రామ్ పేర్కొన్నారు. క్రిస్మస్ పర్వదినాన తమ జీవితాల్లోకి వెలుగులు నింపిన బోడే వెంకట్రామ్‌కి లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వాడలో సమస్యల పరిష్కారానికి చర్యలు : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): మల్లవల్లి పారిశ్రామికవాడలో నెలకొన్న సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పారిశ్రామికవేత్తలకు హామీ ఇచ్చారు. మల్లవల్లి నోటిఫైడ్ ఇండస్ట్రియల్ ఏరియా సర్వీసెస్ సొసైటీ కమిటీ(ఐలా)ని ఇటీవల నూతనంగా ఏర్పాటు చేశారు. కొత్తగా ఎన్నికైన కమిటీ సభ్యులు గత బుధవారం రాత్రి విజయవాడలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యార్లగడ్డను మర్యాదపూర్వకంగా కలిసి పారిశ్రామికవాడ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. పారిశ్రామికవాడలో విద్యుత్ అంతరాయాలను నివారించాలని, కొత్తగా పరిశ్రమల నిర్మాణానికి అనువుగా భూములు మెరక చేసేందుకు మట్టి లభ్యం కావడం లేదని, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరారు. పారిశ్రామికవేత్తలు ప్రస్థావించిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ పారిశ్రామికవాడలో విద్యుత్ సరఫరా అంతరాయాలు నివారించి నాణ్యమైన విద్యుత్ అందించేందుకు విద్యుత్ కేంద్రం మంజూరు అయిందని సత్వరమే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. అగ్నిమాపక కేంద్రం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సిటీ ఎమ్మెల్యే కొండబాబు



కాకినాడ (చైతన్యరథం): ప్రభువైన ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే క్రీస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కాకినాడ జగన్నాధపురంలోని చర్చి స్క్వేర్ సెంటర్ వద్ద గల సెంటినరీ ఆంధ్ర బాప్టిస్ట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు సిహెచ్. యేసుదాసు ఎమ్మెల్యే కొండబాబుకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ... ఏసుక్రీస్తు చూపిన ప్రేమ, శాంతి, కరుణ, సహనాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజహితానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా క్రీస్మస్ పండుగను జరుపుకోవాలని ప్రార్థిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండబాబు చేతుల మీదుగా పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి వి. సుధారాణి, కోశాధికారి డి.వి. రమణ, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, సలహాదారులు ఎ. శామ్యూల్, కె. సుభద్రతో పాటు పెద్ద సంఖ్యలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కరణం రామారావు ఆకస్మిక మృతిపై ఎమ్మెల్యే గోరంట్ల దిగ్భ్రాంతి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): టీడీపీ సీనియర్ నాయకులు కరణం రామారావు ఆకస్మిత మృతిపై ఎమ్మెల్యే ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, యువనాయకుడు రవిరామ్ కిరణ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాజమహేంద్రవరం రూరల్, ధవలేశ్వరం గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు కరణం రామారావు రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందారు. గురువారం టీడీపీ యువ నాయకులు ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్... కరణం రామారావు స్వగృహానికి చేరుకొని వారి పార్థివదేహానికి సందర్శించి టీడీపీ పార్టీ జెండా కప్పి గౌరవ ప్రధంగా సత్కరించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం నివాళులర్పించి... కరణం రామారావు పాడి మోసి అయనపై ఉన్న గౌరవాన్ని రవి రామ్ కిరణ్ చాటుకున్నారు. ఈ సందర్భంగా రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ... అందరితో ఆప్యాయంగా ఉంటూ, తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, అనేక సేవలు అందించారని రోడ్డు ప్రమాదంలో అకస్మితంగా మృతి చెందడం పార్టీకి తీరని లోటని అన్నారు. రామారావు కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని కలిగించాలని రామారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు, రూరల్ మండల అధ్యక్షులు మత్స్యేటీ శివప్రసాద్, గ్రామ అధ్యక్షులు పండూరి అప్పారావు, సీనియర్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# తునిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు... కేక్ కట్ చేసిన ఎమ్మెల్యే దివ్య



తుని (చైతన్యరథం): తేటగుంట క్యాంప్ కార్యాలయంలో క్రిస్మస్ వేడుకలు అంబరాన్నంటాయి. క్రిస్మస్ సందర్భంగా ఉదయానికే క్రైస్తవులు క్యాంప్ కార్యాలయానికి తరలి రావడంతో క్రిస్మస్ శోభ సంతరించుకుంది. క్రైస్తవుల ఆనందోత్సవాల మధ్య మాజీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, ప్రభుత్వ విప్ యనమల దివ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. సీనియర్ నేతలు యనమల రాజేష్, చింతంనీడి అబ్బాయి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈ గ్రామ క్రైస్తవులతో మరియు చిన్నారులతో జరుపుకోవడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. కరుణ దయ ప్రేమ కలిగిన వ్యక్తి ఏసుక్రీస్తు అన్నారు. అనంతరం సీనియర్ నేత యనమల రాజేష్‌తో కలిసి ఆమె బట్టల పంపిణీ చేసి, చర్చకు విరాళం అందజేశారు. తదుపరి చిన్నారుల మధ్య ఆమె కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించారు. ఈ కార్యక్రమానికి క్రైస్తవులు మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

# మహిళా సాధికారతకు కొత్త దిశ చూపిన ఎంపీ కేశినేని శివనాథ్

◆ఎన్.ఐ.ఆర్.డి శిక్షణలతో ఎన్టీఆర్ జిల్లాలో స్వయం ఉపాధి విప్లవం



విజయవాడ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లాలో మహిళా సాధికారతను కేవలం నినాదంగా కాకుండా కార్యరూపంలో నిలబెట్టిన నేతగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ప్రత్యేక గుర్తింపు సంపాదిస్తున్నారు. గతంలో ఏ ఎంపీ చేయని విధంగా, స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) మహిళలకు కేంద్ర స్థాయి సంస్థల ద్వారా నాణ్యమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇప్పించడంలో ఆయన ముందుండడం విశేషం. సీఎం చంద్రబాబు నాయుడు "ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ఉండాలి" అన్న దృక్పథానికి ప్రతిరూపంగా, కేశినేని శివనాథ్ తన సొంత నిధులతో కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎన్.ఐ.ఆర్.డి (NIRDPR)తో భాగస్వామ్యంగా విస్తృత శిక్షణా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. డిసెంబర్ 22 నుంచి 24 వరకు గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మెప్మా ఎస్.హెచ్.జి మహిళలకు చెదలు, బొద్దింకలు, దోమల నివారణపై మూడు రోజుల ప్రత్యేక శిక్షణ నిర్వహించగా, 50 మంది మహిళలు విజయవంతంగా పూర్తి చేసి సర్టిఫికెట్లు పొందారు. ఈ శిక్షణ ముగింపు కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తదితరులు పాల్గొని ఎంపీ కేశినేని శివనాథ్ కృషిని ప్రశంసించారు. "ఇప్పటి వరకు ఎస్.హెచ్.జి మహిళలను కేంద్ర సంస్థల శిక్షణకు పంపించిన ఎంపీ లేరు. ఈ ఘనత కేశినేని శివనాథ్‌కే దక్కుతుంది" అని వారు స్పష్టం చేశారు.

# నెల్లూరులో అంబరాన్నంటిన టీడీపీ సంబరాలు

## టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వర రెడ్డి

నెల్లూరు, (చైతన్యరథం): టీడీపీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వర రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు రవిచంద్రకు ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. మొదట ఎన్టీఆర్ విగ్రహానికినాయకులు, కార్యకర్తలుి నివాళులర్పించారు. రవిచంద్ర, వెంకటేశ్వర రెడ్డితో పాటు జిల్లా కమిటీలో వివిధ పదవుల్లో నియమితులైన నాయకులందరికీ అభినందనలు వెల్లువెత్తాయి. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున తరలి వచ్చారు. జిల్లా కార్యవర్గాన్ని అభినందించిన వారిలో ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, పాశం సునీల్ కుమార్, మాజీ ఎమ్మెల్యే లు కంభం విజయ రామిరెడ్డి, కొమ్మి లక్ష్మయ్య నాయుడు, నెలవల సుబ్రమణ్యం, వాటర్ వేస్ అథారిటీ చైర్మన్ డాక్టర్ జెడ్ శివప్రసాద్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ ఆనం వెంకట రమణ రెడ్డి , ఏపీ కనీస వేతన సలహా బోర్డు చైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులు రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, తాళ్ళపాక అనురాధ, గూటూరు మురళీ కన్నబాబు, వి కేశవ చౌదరి, మలిశెట్టి వెంకటేశ్వర్లు, పి ఎల్ రావు, అనుబంధ సంఘ నాయకులు, పాశం శేషయ్య,రసూల్, గోవిందు తదితరులు ఉన్నారు.





రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని నెల్లూరు జిల్లా టీడీపీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిశారు. సంతపేటలోని ఆనం నివాసంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో టీడీపీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా వారిద్దరికీ మంత్రి ఆనం శుభాకాంక్షలు తెలిపారు.



సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన నెల్లూరు పార్లమెంట్ టీడీపీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బీద రవిచంద్ర యాదవ్, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి అల్లిపురంలోని సోమిరెడ్డి నివాసంలో జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో టీడీపీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. బీద రవిచంద్ర, చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డికి సోమిరెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉదయగిరిలో ఘనంగా క్రిస్మస్ సంబరాలు



వింజమూరు, (చైతన్యరథం): ఉదయగిరి నియోజకవర్గంలో ఏసుప్రభు పుట్టినరోజు సంబరాలు అంబరాన్ని అంటాయి. క్రిస్టియన్ సోదరులందరూ ఏకువజామనే ప్రార్థనా మందిరాలకు చేరుకొని కరుణామయుడు లోక రక్షకుడు ఏసుప్రభువుకు ప్రార్థనలు చేశారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు శ్రీ కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గంలోని అన్ని ప్రార్థనా మందిరాలకు స్వీట్లను పంపిణీ చేశారు. ఎనిమిది మండలాల నాయకులు ఏ మండలానికి సంబంధించిన ఆ మండలంలోని చర్చల వద్దకు వెళ్లి పాస్టర్లకు స్వీట్లను పంపిణీ చేసి, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. శాంతి,దయ, ప్రేమ ,ధర్మం, న్యాయం, అహింస, పరోపకారం, వంటి ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవళికి ఆచరణీయమని క్రీస్తు చూపిన సన్మార్గంలోనే ప్రతి ఒక్కరూ పయనించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. క్రిస్టియన్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని రాష్ట్రాన్ని సుపరిపాలన వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్‌పై రాష్ట్ర ప్రభుత్వంపై ఆ ఏసుప్రభు కరుణాకటాక్షాలు మెండుగా ఉండాలని ప్రార్థించాలని ఎమ్మెల్యే తెలియజేశారు.

# అంగన్‌వాడీలకు సెల్ ఫోన్ల పంపిణీ

మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ వర్కర్లకు, హెల్పర్లకు ప్రభుత్వం అందిస్తున్న సెల్ ఫోన్లను మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అందించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 438 సెల్ ఫోన్లను అంగన్వాడీలకు ఎమ్మెల్యే అందించారు. అంతే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా 44 అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్ గ్రేడ్ చేస్తూ...సంబంధిత ప్రొసీడింగ్ ఆర్డర్ల కాపీలను అంగన్వాడీలకు అందించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.....భావి తరాలకు ముందస్తు పాఠాలు బోధిస్తూ, వారికి నాణ్యమైన భోజనం అందిస్తూ, తల్లిలా లాలిస్తూ చూసుకునే అంగన్వాడీల సేవలను కూటమి ప్రభుత్వం గుర్తించి వారి సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. అంగన్వాడీ సెంటర్లో చిన్న చిన్నగా పాఠాలు నేర్చుకోవడం మొదలు పెడుతున్న చిన్నారుల భవిష్యత్తును మంచి మార్గంలో పెట్టాల్సిన కీలక బాధ్యత అంగన్వాడీలపైనే ఉందన్నారు. ప్రారంభ దశలోనే మంచి అలవాట్లు నేర్పిస్తే...వారు పెద్దవారు అయినకొద్దీ ఆ మార్గంలోనే వెళతారు. ఇలా ప్రతి అంగన్వాడీ బాధ్యతగా పిల్లల భవిష్యత్తుకు ఊతమందించాలి. వారికి సరైన సమయానికి నాణ్యమైన భోజనం అందించాలి. గర్భిణిలు, బాలింతలకు ప్రభుత్వం అందించేటువంటి పౌష్టికాహారాన్ని బాధ్యతగా అందించాలి అని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఆగళి జెడ్పీటీసీ ఉమేష్, మడకశిర నియోజకవర్గంలోని ఐదు మండలాల టీడీపీ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు పాల్గొన్నారు.



# టీడీపీ హయాంలోనే సర్వమతాలకు సమాదరణ

పెందుర్తి, (చైతన్యరథం): వేపగుంట బీసీ కాలనీ చర్చ్‌లో ఘనంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు హృదయపూర్వక క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గండి బాబ్జీ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ పాలనలోనే అన్ని మతాలకు సమాన గౌరవం, మైనారిటీ వర్గాలకు భద్రత, సంక్షేమం లభిస్తుందనే విషయం ప్రజలకు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. క్రిస్మస్ పండుగ ద్వారా ప్రేమ, త్యాగం, మానవత్వం అనే విలువలు సమాజంలో బలపడతాయని, యేసుక్రీస్తు బోధనలు నేటి రాజకీయ, సామాజిక జీవితానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.పెందుర్తి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే తమ లక్ష్యమని, మైనారిటీ వర్గాల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. మతాల మధ్య చిచ్చు పెట్టే రాజకీయాలకు తాము పూర్తిగా వ్యతిరేకమని, ప్రజల మధ్య ఐక్యతే తమ రాజకీయ దృక్పథమని గట్టి స్వరంతో ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు మరింత పెరుగుతోందని, ప్రతి వర్గానికీ న్యాయం చేయడమే పార్టీ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో చర్చ్ పెద్దలు, స్థానిక నాయకులు, క్రైస్తవ విశ్వాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పేద ప్రజల సంక్షేమానికి కూటమి పెద్దపీట

## 100 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే రాజు



మడకశిర, (చైతన్యరథం): మడకశిర నియోజకవర్గానికి చెందిన 100మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కులను మడకశిర శాసనసభ్యులు మరియు టీటీడీ పాలకమండలి సభ్యుడు రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిరలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం అందించారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతూ, ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు అందరికీ ఆర్థిక సహాయం అందేలా ఎమ్మెల్యే రాజు చేసిన కృషి ఫలితంగా 100మందికి రూ.35,56,392విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యానికి, పేద ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ప్రతి పేదవారికి ఉచిత వైద్యం అందాలి, ప్రతి పేదవారి ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందాలి, ఆపదలో ప్రతి కుటుంబాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకోవాలని అనే బలమైన సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఈ విధంగా పేదవారిని పట్టించుకున్న దాఖలాలు లేవు. పేదవారి ఆరోగ్యాన్ని, ఆపదలో ఉన్న పేదవారిని గాలికొదిలేశారు. కేవలం వైసీపీ నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టి జేబుల్లో కోట్లు నింపుకోవడం, తాడేపల్లి ప్యాలెస్ కు కమీషన్లను పంపించడమే లక్ష్యంగా పనిచేశారన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి పూర్తిగా మంగళం పాడేశారన్నారు. కూటమి ప్రభుత్వం పేదవారిని ఆదుకోవడంతో పాటు అభివృద్ధి - సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా ముందుకు నడుపుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మరియు గుండుమల తిప్పేస్వామి, కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



## క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మిగనూరు ఎమ్మెల్యే

ఎమ్మిగనూరు, (చైతన్యరథం): పట్టణంలోని సీఎస్ఐ, ఎంబీ చర్చిలను ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి సందర్శించి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రేమ, క్షమ, శాంతి మానవత్వ సందేశాన్ని ప్రపంచానికి అందించిన యేసు క్రీస్తు బోధనలు సమాజంలో మరింత విస్తరించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్స్, సంఘ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



**పెనుగొండ నియోజకవర్గం పెనుగొండ రూరల్ మండలం దుద్దె బండ పంచాయతీలోని చంద్రగిరి, గొల్లపల్లి, దుద్దేబండ గ్రామాలలో శ్రీ భక్త కనకదాస కురుబ కమ్యూనిటీ భవనానికి. 15 లక్షల రూపాయలు మంజూరు చేసిన హిందూపురం పార్లమెంటు సభ్యుడు బీకే పార్థసారథికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామస్తులు**

# బనగానపల్లిలో ప్రజాదర్బార్

## అర్జీలు స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



బనగానపల్లి, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు. నేడు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడిక్కడే ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా బనగానపల్లె పట్టణ పరిధిలోని భానుముక్కలకు చెందిన 16 వ వార్డులోని రాంభూపాల్ నగర్ లో మౌలిక సదుపాయాల కల్పన అంశాన్ని స్థానిక మహిళలు మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది.. ముఖ్యంగా స్థానికంగా తమ కాలనీలో రహదారులు, డ్రైన్లు, వీధి దీపాలు, త్రాగునీటి వంటి సమస్యలు ఉన్నాయని మంత్రికి తెలపగా తక్షణం తాగునీటి సమస్యను పరిష్కరించాలని మంత్రి అధికారులు ఆదేశించారు. అదే క్రమంలో స్థానికంగా మౌలిక సదుపాయాలు కల్పన విషయంలో త్వరితగతిన ఆయా సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇవ్వడం జరిగింది. ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతోంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.



**పెనుకొండ లోని క్యాంప్ కార్యాలయానికి వివిధ సమస్యలు, కారణాలపై విచ్చేసిన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో సమావేశమై వారి సమస్యలను విని పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చిన రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత**

# క్రీస్తు బోధనలు సన్మార్గ సోపానాలు



చిలకూరిపేట, (చైతన్యరథం): ప్రేమ, క్షమ, ఆనందం, దాతృత్వం నిండిన క్రీస్తు బోధనలు సమాజ నిర్మాణానికి, మానవాళి సన్మార్గానికి గొప్ప ఆదర్శాలని, ప్రభువు త్యాగాలను స్మరిస్తూ ఆయన చూపిన మార్గాన్ని అనుసరించడమే ఆ పరిశుద్ధాత్మునికి ఇచ్చే ఉన్నతమైన కానుకని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని పట్టణంలోని తూర్పుమాలపల్లెలోని లూథరన్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ప్రత్తిపాటి పాల్గొన్నారు. ముందుగా కేక్ కట్ చేసి చిన్నారులకు తినిపించిన ఆయన పాస్టర్ల ఆశీర్వాదం తీసుకొని, పిల్లలు ప్రదర్శించిన క్రీస్తుజననం ఘట్టాలను తిలకించారు వారిని అభినందించారు.

**చంద్రబాబు.. హయాంలోనే క్రైస్తవులకు మేలు**

మేరీమాత తనయునిగా ఏసుప్రభువు జన్మించిన సుదినం ప్రపంచానికే గొప్ప పండుగగా మారిందని, క్రైస్తవం మతం కాదని, పరోపకారాన్ని కాంక్షించే సన్మార్గమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే క్రైస్తవులకు నిజమైన మేలు జరిగిందన్నారు. పాస్టర్లకు గౌరవ వేతనం అందించడం, జెరూసలేం యాత్రకు ప్రభుత్వం తరుపున ఆర్థికసాయం, చర్చిల నిర్మాణానికి నిధుల కేటాయింపు, క్రైస్తవ కార్పొరేషన్ కు బడ్జెట్లో నిధుల కేటాయించడం వంటి నిర్ణయాలతో ముఖ్యమంత్రి చంద్రబాబు మైనారిటీలైన క్రైస్తవుల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. గతంలో సెమీ క్రిస్మస్ వేడుకల్నికూడా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ప్రభుత్వపరంగానే కాకుండా, పార్టీ పదవుల్లోనూ క్రైస్తవులకు టీడీపీ అధినాయకత్వం సముచిత ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తోందన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, పిల్లి లెనిన్, గెరా రాము, వడ్డీని ఏకోశవ, గట్టుపల్లి మాణిక్యారావు, దార్ల సుబ్బారావు, కప్పుల రాంబాబు, మైలా గణేష్, గొట్టిపాటి బాబు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో బంధు ప్రీతి ఆనాడే అంతం

## సంసద్ ఖేల్ మహెూత్సవ్‌లో ప్రధాని మోదీ వెల్లడి

క్రీడాకారుల ఎంపికలో బంధుప్రీతి 2014లోనే అంతమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇప్పుడు కష్టపడేతత్వం. నైపుణ్యం ఉన్న పేద పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని తెలిపారు. యువతలో క్రీడా సంస్కృతి, నాయకత్వ లక్షణాలను ప్రోత్సహించే లక్ష్యంతో ఢిల్లీలో నిర్వహించిన 'సంసద్ ఖేల్ మహెూత్సవ్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా వేలాది ప్రతిభావంతులైన క్రీడాకారులను దేశం గుర్తిస్తోందని చెప్పారు. "2014కు ముందు క్రీడాకారుల ఎంపికలో అవినీతి, అక్రమాలు ఉండేవి. ఈ విధానానికి ముగింపు పలికి దశాబ్దమైంది. మేం అధికారంలోకి వచ్చాక పరిస్థితులు పూర్తిగా మెరుగయ్యాయి. ప్రస్తుతం పేద కుటుంబాల పిల్లలు కూడా ప్రతిభ, కష్టపడే తత్వంతో క్రీడల్లో రాణిస్తూ ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారు" అని మోదీ తెలిపారు. 2014కు ముందు క్రీడల కోసం దేశ బడ్జెట్లో రూ.1200 కోట్లు కేటాయిస్తే.. ఆ తర్వాతి కాలంలో రూ.3వేల కోట్లు కంటే ఎక్కువ కేటాయిస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేక పథకాల ద్వారా అర్హులైన అథ్లెట్లకు నెలకు రూ.25 వేల నుంచి రూ.50వేల వరకు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు చెప్పారు. "దేశంలో ఉన్న ప్రతి అథ్లెట్కు ఓ విషయం చెప్పాలనుకుంటున్నా. మీరు కేవలం మీ విజయం కోసం మాత్రమే ఆడటం లేదు. దేశం కోసం ఆడుతున్నారు.



త్రివర్ణ పతాక గౌరవం కోసం ఆడుతున్నారన్న విషయం మర్చిపోవద్దు" అని దిశానిర్దేశం చేశారు. తమ పిల్లలు కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోనూ రాణించేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని, క్రీడా రంగంలో వచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. అది వారిని శారీరకంగా, మానసికంగానూ ఆరోగ్యంగా ఉంచేందుకు దోహదం చేస్తుందన్నారు. 2030లో కామన్వెల్త్ క్రీడలకు భారత్ ఆతిథ్యమిస్తోందని, 2036లో ఒలింపిక్స్ క్రీడలకు కూడా వేదికగా నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తోందని ఈ సందర్భంగా ప్రధాని మోదీ తెలిపారు.



# అప్పుడు నేనక్కడే ఉన్నాను

దాదాపు ఏడాదిన్నర క్రితం హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియాను ఇజ్రాయెల్ అంతం చేసిన ఘటన యావత్ ప్రపంచాన్ని ఉలికిపాటుకు గురి చేసింది. దీనికి సంబంధించి తాజాగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక విషయాన్ని వెల్లడించారు. ఈ హత్యకు కొన్ని గంటల ముందే తాను హనియాను కలిశానని తెలిపారు. ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గడ్కరీ 2024 నాటి తన ఇరాన్ పర్యటనను గుర్తుచేసుకున్నారు. "2024లో ఇరా నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి భారత్‌కు ఆహ్వానం వచ్చింది. దీంతో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సూచన మేరకు మన ప్రభుత్వం తరఫున నేను ఆ కార్యక్రమానికి హాజరయ్యేందుకు టెహ్రాన్ వెళ్లాను. అక్కడ మాకు ఓ ఫైవ్ స్టార్ హెూటల్ వసతి ఏర్పాటుచేశారు. ఆ సందర్భంగా పలు దేశాల అధిపతులు, ఉన్నతాధికారులు అనధికారికంగా సమావేశమయ్యారు. వారిలో ఒక్కరు మాత్రం ఏ దేశానికీ అధినేత కాదు. అతడే హమాస్ నాటి చీఫ్ ఇస్మాయిల్ హనియా, నేను అతడిని కలిశా. అధ్యక్షుడు, చీఫ్ జస్టిస్ కలిసి హనియా ప్రమాణస్వీకారానికి వెళ్లడం చూశా. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత నేను హెూటలకు తిరిగొచ్చా. మరుసటిరోజు తెల్లవారుజామున 4 గంటలకు ఇరాన్ రాయబారి నా వద్దకు వచ్చి 'మనం వెంటనే ఇక్కడి నుంచి వెళ్ళిపోవాలి' అని చెప్పారు. ఏం జరిగిందని అడిగితే.... 'హమాస్ చీఫ్ హత్య జరిగింది. అని చెప్పాడు. నేను షాక్ అయ్యా" అని గడ్కరీ నాటి సంఘటనను వివరించారు. 2024 జూలై 31న హనియా హత్య జరిగిన సంగతి తెలిసిందే. పెజెష్కియాన్ ప్రమాణ కార్యక్రమానికి హాజరైన అనంతరం హనియా టెహ్రాన్లోని విలాసవంతమైన తన గెస్ట్ హౌస్కు వెళ్లాడు. ఆ తర్వాత కాసేపటికే ఇజ్రాయెల్ ఈ భవనంపై క్షిపణి దాడి జరిపింది. ఈ ఘటనలో హనియాతో పాటు ఆయన అంగరక్షకుడు మృతి చెందాడు. ఇజ్రాయెల్ హమాస్ యుద్ధం సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది.

# మాధ్యమాల వినియోగంలో సైనికులకు సడలింపు



సైనికులు సామాజిక మాధ్యమాలను వినియోగించడంపై కఠిన వైఖరి అవలంబిస్తూ వచ్చిన భారత రక్షణశాఖ, తాజాగా ఈ నిబంధనలను కాస్త సడలించింది. జవాన్లు, సైనికాధికారులు ఇన్‌స్టాగ్రామ్ను వీక్షించేందుకు అనుమతి కల్పించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు రక్షణశాఖ వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే, ఇందుకు కొన్ని షరతులు కూడా విధించినట్లు సమాచారం. తాజా సవరణలకు సంబంధించి అన్ని సైనిక యూనిట్లకు ఆర్మీ హెడ్ క్వార్టర్స్ మార్గదర్శకాలు పంపించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. కేవలం సమాచారం తెలుసుకునేందుకు మాత్రమే సైనికులు ఇన్స్టాగ్రామ్ ను ఉపయోగించాలని అందులో స్పష్టంగా వెల్లడించారు. పోస్టులు చేయడం, కామెంట్లు పెట్టడం, షేరింగ్, మెసేజ్‌కు రియాక్ట్ అవడం వంటివి చేయకుండా కఠిన ఆంక్షలు అమల్లో ఉంటాయని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అంటే.. సైనికులు కేవలం ఇన్స్టాగ్రామ్ను వీక్షించొచ్చు కానీ.. అందులో ప్రతిస్పందించేందుకు అనుమతి ఉండదన్నమాట. ఇవే నిబంధనలు ఫేస్బుక్ యూట్యూబ్, ఎక్స్ వంటి ఇతర మాధ్యమాలకు కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయి.ఇక, తమ ఖాతాల్లో తప్పుదోవ పట్టించే పోస్టులు, నకిలీ సమాచారం ఉన్నట్లయితే వాటిని తక్షణమే. సీనియర్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. వీపీఎన్లు, నకిలీ వెబ్సైట్లు, వెబ్ ప్రాక్సీలు వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోను ఉపయోగించొద్దని సైనికులను మరోసారి. హెచ్చరించారు. డిజిటల్ అవగాహన, దేశ భద్రత మధ్య సైనికులు సమతూకంగా ఉండాలని ఈ మార్గదర్శకాలతో గుర్తుచేశారు. అయితే, సైనికులు వీటిని వినియోగించడంపై ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తుంటామన్నారు. హనీట్రాప్, డబ్బు ఆశ జూపి సున్నితమైన సమాచారాన్ని దొంగలించడం వంటి ఘటనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల వినియోగంపై ఆర్మీ కఠిన నిబంధనలు అమలుచేస్తోంది. 2000లో ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ సహా 89 మొబైల్ యాప్‌పై సైన్యం నిషేధం విధించింది. అయితే, ఆ తర్వాత ఇందులో కొన్ని సడలింపులు తీసుకొచ్చింది. ఫేస్బుక్, యూట్యూబ్ ఎక్స్, లింక్షన్, టెలిగ్రామ్, వాట్సప్ వంటి వాటిని పాక్షికంగా వినియోగించేందుకు అనుమతినిచ్చింది.

# భారత్ ట్యాక్సీతో డ్రైవర్లకు లాభాల పండుగ

ఓలా, ఉబర్ లాంటి ప్రైవేటు ట్యాక్సీ అగ్రిగేటర్ సంస్థల తరహాలో త్వరలోనే 'భారత్ 'ట్యాక్సీ' సర్వీసును ప్రారంభించనున్నట్లు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఆ సంస్థల్లో డ్రైవర్లకు కాకుండా యాజమాన్యాలకు లాభాలు వెళ్తున్నాయని, అందుకు భిన్నంగా లాభాలను మొత్తం డ్రైవర్లకే పంచే విధంగా 'భారత్ ట్యాక్సీని తీసుకురానున్నట్లు వివరించారు. వినియోగదారులకు సౌకర్యంతో పాటు డ్రైవర్లకు అదనపు ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా భారత్ ట్యాక్సీని మరో రెండు నెలల్లో ఆవిష్కరించనున్నట్లు వెల్లడించారు. కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించే ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి దక్కుతుందని అమిత్ షా చెప్పారు. హరియాణాలోని పంచకులలో బుధవారం జరిగిన 'కృషక్ భారతి కోపరేటివ్ లిమిటెడ్ (కేఆర్బీహెచ్‌సీ)తో కార్యక్రమంలో అమిత్షా ఈ మేరకు మాట్లాడారు. సహకార రంగం ద్వారా రైతులను సంపన్నులను



చేయడానికి మోదీ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి కోసం రూ.80వేల కోట్లుగా ఉన్న బడ్జెట్ను రూ1.87 లక్షల కోట్లకు పెంచామన్నారు. దీని ద్వారా దశలవారీగా రైతుల ఆదాయాన్ని పెంచడానికి పునాది వేసినట్లు చెప్పారు.



# పూణే మునిసిపల్ ఎన్నికల్లో కాయ్ రాజా కాయ్

## ఓటర్లకు థాయ్‌ల్యాండ్ ట్రిప్‌లు, ఇళ్ల స్థలాలు, బంగారు ఆభరణాలు మోటార్ బైకులు ఎర

పుణె మున్సిపల్ ఎన్నికలకు మరో మూడు వారాల గడువుండగా భ్యర్థులు ముమ్మర ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు ఖరీదైన కానుకలు, ఉచితాలను ఎరగా వేస్తున్నారు. పట్టుచీరలు మొదలు.. బైకులు లగ్జరీ కార్లు, బంగారు ఆభరణాలు, విదేశీ ట్రిప్పుల వంటివి ఆశ చూపిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకోసం లక్కీ డ్రాలను నిర్వహిస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. పుణె మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు జనవరి 15న జరగనున్నాయి. ఈ క్రమంలో పలు వార్డుల్లో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు అభ్యర్థులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వార్డులో స్థానిక సీనియర్ నేత.. కొంతమంది మహిళా ఓటర్లను లక్ష్యంగా చేసుకొని వారికి కొన్ని గజాల భూమిని ఇచ్చేందుకు సిద్ధమైనట్లు సమాచారం. ఇందుకోసం లక్కీ డ్రా నిర్వహిస్తున్నారని, ఇప్పటికే వీటికి రిజిస్ట్రేషన్లు మొదలు పెట్టినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అన్ని వర్గాల ఓటర్లను ఆకట్టుకునేందుకు అభ్యర్థులు అనేక వ్యూహాలు అమలు చేస్తున్నారు. మరో డివిజన్లో ఓ అభ్యర్థి, దంపతుల కోసం ఐదు రోజుల పాటు థాయ్‌లాండ్ ఆఫర్ చేస్తున్నాడు. ఇతర వార్డుల్లోనూ లక్కీ డ్రా పేరుతో ఓటర్లకు బైక్లు, ఎస్‌యూవీలు, బంగారు ఆభరణాలు ఇచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. మరో వార్డులో మహిళలను ఆకట్టుకునేందుకు పట్టుచీరలను పంచడం మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే ఓ వార్డులో 500 మందికి సైకిళ్లు, కుట్టుమిషిన్లు పంపిణీ చేశారట, పుణెలో క్రికెట్ అభిమానుల కోసం లీగ్ మ్యాచ్లు ఏర్పాటు చేసి యువ ఓటర్లకు నగదు బహుమతులు అందజేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. మరో చోట మెగా లక్కీ డ్రా ఏర్పాటు చేసిన ఓ అభ్యర్థి లగ్జరీ ఎస్ యూవీని బహుమతిగా పెడుతున్నారని తెలిసింది. ఇటీవల ఓ చోట ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దాదాపు ఐదు వేల మంది పాల్గొన్నారట. అయితే, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే వారిపై చర్యలు తీసుకోవాలని రాజకీయ విశ్లేషకులు, సామాజిక వేత్తలు చెబుతున్నారు. అభ్యర్థుల ఖర్చుపై నిఘా పెట్టాలని, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై వేటు వేయాలని సూచిస్తున్నారు.

## హసీనా నియోజకవర్గం నుంచి

# బరిలోకి దిగుతున్న హిందూనేత

*- స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్టు ప్రకటన*



బంగ్లాదేశ్‌లో మరికొన్ని రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అక్కడి రాజకీయ పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో మాజీ ప్రధాని షేక్ హసీనా ప్రాతినిధ్యం వహించిన గోపాల్‌గంజ్-3 స్థానంనుంచి ఓ హిందూ నేత పోటీకి సన్నద్ధమవుతున్నారు. న్యాయవాది అయిన గోవిందా చంద్ర ప్రామాణిక్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారు. అక్కడ మైనార్టీలపై దాడులు జరుగుతున్నవేళ కీలక స్థానంనుంచి హిందూ వ్యక్తి పోటీలో దిగడం గమనార్హం. బంగ్లాదేశ్ జాతీయ హిందూ మొహజోతే (హిందూ మహాకూటమి)లో కీలక సభ్యుడిగా ఉన్న గోవిందా ప్రామాణిక్.. తాను సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. అయితే, తనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని, స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగనున్నట్టు చెప్పారు. పార్టీల ఆదేశాలకు కట్టుబడి కొన్ని ప్రజా సమస్యలను ఎంపీలు లేవనెత్తలేరని, అటువంటి ఇబ్బందులు. లేకుండా ప్రజల తరపున గళాన్ని వినిపించేందుకు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని స్థానిక మీడియాతో పేర్కొన్నారు.

దేశంలో ప్రస్తుతం హిందూ జనాభా సుమారు 10శాతం ఉంటుందని.. మత మార్పిడులు, విదేశాలకు వలస వెళ్లడంతో ఈ జనాభా తగ్గిందని ప్రామాణిక్ చెబుతున్నారు. హిందువులపై పలు సందర్భాల్లో దాడులు జరిగాయని, అయినప్పటికీ సురక్షితంగానే ఉన్నారని చెప్పారు. కానీ, ఇటీవల మైనార్టీలే లక్ష్యంగా అక్కడ మళ్లీ దాడులు జరుగుతున్న విషయం తెలిసిందే. ఇదిలాఉంటే బంగ్లాదేశ్‌లో ఫిబ్రవరి 12న సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. హసీనాకు చెందిన అవామీ లీగ్ పార్టీ కార్యకలాపాలపై నిషేధం ఉన్న కారణంగా వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీ పోటీ చేయడం కుదరదని తాత్కాలిక ప్రభుత్వం తాజాగా పేర్కొంది.

# నా దగ్గర కొత్త ప్లాన్ ఉంది

*బంగ్లాలో అడుగుపెట్టిన బీఎన్పీ నేత తారిక్ - శాంతి పునరుద్ధరణకే వచ్చానంటూ ప్రసంగం*



బంగ్లాదేశ్‌లో కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. హింస, నిరసనలతో అస్థిరంగా మారిన ఆ దేశానికి 17ఏళ్ల తర్వాత తిరిగొచ్చిన బీఎన్‌పీ నేత తారిక్ రహమాన్.. పార్టీ మద్దతుదారుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. మెరుగైన బంగ్లాదేశ్‌ను నిర్మించేందుకు తనవద్ద ప్లాన్ ఉందని వెల్లడించారు. కలిసికట్టుగా దానిని నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తన తల్లి, మాజీ ప్రధాని ఖలీదా జియా అనారోగ్యం గురించి ప్రస్తావించారు. "1971లో ఒకసారి.. మళ్లీ 2024 జులైలో మరోసారి స్వాతంత్ర్యాన్ని సాధించుకున్నాం. మెరుగైన బంగ్లాదేశ్ నిర్మించేందుకు, శాంతిని తీసుకొచ్చేందుకు బీఎన్పీ అవిశ్రాంతంగా పనిచేస్తుంది. ఈ ప్రయాణంలో అన్ని వర్గాలను కలుపుకొని వెళ్తాం. ఉస్మాన్ హాదీ (ఇటీవల హత్యకు గురైన విద్యార్థి నాయకుడు) ప్రజాస్వామ్య బంగ్లాదేశ్ కోసం కలలు కన్నాడు. అతడి కల కోసం బీఎన్‌పీ పనిచేస్తుంది" అని పుర్బాచల్‌లో జరిగిన సభలో ప్రసంగించారు. అలాగే మాజీ ప్రధాని హసీనా పాలనపై విమర్శలు గుప్పించారు. ఆమె పాలనలో ఎవరూ ఒక్క మాట కూడా మాట్లాడలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇన్నేళ్ల తర్వాత స్వదేశానికి వచ్చిన ఆయనను పార్టీ కార్యకర్తలు చుట్టుముట్టారు. భారీగా మద్దతుదారులు రావడంతో భద్రతా సిబ్బంది ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఇదిలా ఉంటే, ప్రస్తుతం ఢాకాలో చికిత్స పొందుతోన్న తన తల్లి ఖలీదా జియా గురించి మాట్లాడుతూ.. తన మనసంతా ఆమె వద్దే ఉందన్నారు. ఈ ప్రసంగం అనంతరం తన తల్లిని చూసేందుకు ఆసుపత్రికి వెళ్లారు.

# సిడ్నీ 'రియల్ హీరో'కు సర్కారు సాహస పురస్కారం

**ప్రభుత్వ ప్రణాళికను ప్రకటించిన ప్రధాని ఆల్బనీస్**



సిడ్నీలోని బోండీ బీచ్‌లో ఉగ్ర కాల్పుల ఘటనలో అహ్మద్ అల్ అహ్మద్ అనే వ్యక్తి ఉగ్రవాదులకు ఎదురొడ్డి ఎంతోమంది ప్రాణాలు కాపాడిన విషయం తెలిసిందే. ఈ 'రియల్ హీరో' ధైర్యసాహసాలకుగాను ఆయనను సాహస పురస్కారంతో సత్కరించాలని ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రణాళిక చేస్తోంది. క్రిస్మస్ సందర్భంగా సిడ్నీలో జరిగిన కార్యక్రమంలో ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ పాల్గొన్నారు. తర్వాత విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్రకటన చేశారు. బోండీ బీచ్‌లో హనుక్కా వేడుకల్లో యూదులకు వ్యతిరేకంగా జరిగిన ఉగ్ర దాడి తరువాత జరుపుకొంటున్న క్రిస్మస్ చాలా భిన్నమైందన్నారు. దాడి సమయంలో ప్రజలను రక్షించేందుకు తమ ప్రాణాలను పణంగా పెట్టినవారిని గుర్తు చేసుకున్నారు. వారికి గౌరవ పురస్కారాలు అందించే ప్రణాళిక చేస్తున్నట్టు తెలిపారు. న్యూ సౌత్ వేల్స్ నేత క్రిస్మిన్స్ మాట్లాడుతూ.. యూదులకు ఆస్ట్రేలియన్లు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కష్టకాలంనుంచి బయటపడేందుకు వారికి సాయం చేస్తామన్నారు.

ఇక, ఉగ్రదాడి నేపథ్యంలో దేశంలో తుపాకీ చట్టాలను కఠినతరం చేశారు. న్యూసౌత్ వేల్స్ రాష్ట్ర శాసనసభలో దీనికి ఆమోదం లభించింది. ఓ వ్యక్తి పేరుమీద నాలుగు తుపాకులు మాత్రమే ఉండేలా నిబంధనలను సడలించింది. అత్యంత ప్రమాదకరమైన ఆయుధాల వర్గీకరణను చేపట్టాలని నిర్ణయించింది. తుపాకీ లైసెన్స్ కాలపరిమితిని రెండేళ్లకు తగ్గించింది. తిరస్కరణకు గురైన లైసెన్స్‌లపై సమీక్షలు నిలిపివేసింది. దీంతోపాటు ఉగ్రవాదాన్ని ప్రేరేపించేలా ఉండే గుర్తులను బహిరంగంగా ప్రదర్శించడాన్ని నిషేధించింది.

# చైనాలో భారత ట్రావెల్ వ్లాగర్ నిర్బంధం

**దారుణంగా వ్యవహరించారంటూ బాధితుడి ఆవేదన**



అరుణాచల్ ప్రదేశ్ గురించి మాట్లాడినందుకు తనను చైనా అధికారులు నిర్బంధించారని భారత్‌కు చెందిన ట్రావెల్ బ్లాగర్ అనంత్ మిత్తల్ ఆరోపించాడు. ఈనెల 16న జరిగిన ఘటన గురించి ఇన్‌స్టాలో వీడియో ద్వారా వెల్లడించాడు. 'ఆన్ రోడ్ ఇండియా' పేరిట అనంత్ ట్రావెల్ వీడియోలు చేస్తుంటాడు. ఇటీవల తన స్నేహితుడిని కలిసేందుకు చైనా వెళ్లానని అనంత్ తెలిపాడు. గ్వాంగ్ జా విమానాశ్రయంలో ఇమిగ్రేషన్ ప్రక్రియ క్రమంలో తనను ఓ సీనియర్ అధికారి పక్కకు తీసుకెళ్లారన్నాడు. అక్కడ ఓ ప్రాంతంలో కూర్చోబెట్టారని, తనతోపాటు మరో కొరియా, బంగ్లాదేశ్‌కు చెందిన వ్యక్తులు కూడా ఉన్నారన్నాడు. దాదాపు 15 గంటలు తనను నిర్బంధించి విచారించారన్నాడు. తన లగేజీని తనిఖీ చేసి, కెమెరా, ఫోన్లన్నింటినీ స్వాధీనం చేసుకున్నట్టు తెలిపాడు. నిర్బంధ సమయంలో తనకు కనీసం ఆహారం అందించలేదని, అక్కడి భారత రాయబార కార్యాలయం అధికారులతో మాట్లాడేందుకూ అనుమతివ్వలేదని పేర్కొన్నాడు. విచారణ ముగిసిన అనంతరం.. తనను వదిలేశారని, ఈ ఘటన తనను మానసికంగా కుంగదీసిందని వాపోయాడు.

ఇటీవల అరుణాచల్ ప్రదేశ్‌కు చెందిన ఓ మహిళను షాంఘై విమానాశ్రయంలో చైనా అధికారులు నిర్బంధించిన సంగతి తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్‌లో తాను కూడా మూడేళ్లు చదువుకున్నానని, జరిగిన ఘటనపై ఆందోళన వ్యక్తం చేస్తూ అప్పట్లో ఓ వీడియో చేశానన్నాడు. అందువల్లే ఇప్పుడు చైనా అధికారులు తనను నిర్బంధించారని ఆరోపించాడు. ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని భారత ప్రభుత్వాన్ని కోరాడు. ఇక, అనంత్ వీడియోపై భారత్ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.




# కువైట్ వీసాలపై కొత్త ఫీజులు!

కువైట్‌లోకి ఎంట్రీ, విజిట్ వీసాలపై కొత్త ఎగ్జిక్యూటివ్ నిబంధనల కింద నెలకు 10 కువైటీ దినార్ల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. డిసెంబర్ 23నుంచి కొత్త విధానం అమల్లోకి వచ్చింది. ఈ కొత్త నిబంధనలు విజిటర్లు, ఇన్వెస్టర్లు, ఉద్యోగులు, రెసిడెంట్స్‌కు వర్తిస్తాయని కువైట్ హోం మంత్రిత్వశాఖ వెల్లడించింది. వీసా కేటగిరీల్లో నివాస ప్రక్రియను క్రమబద్ధీకరించే లక్ష్యంతో వీటిని తీసుకువచ్చారు. మరోవైపు విదేశీయులు తమ జననాల్ని నమోదు చేసుకోవడానికి 4 నెలల సమయం ఇచ్చారు. అది దాటితే జరిమానాలు విధించనున్నారు. మొదటి నెలలో రోజుకు 2 కువైటీ దీనార్లు.. మొదటి నెల అనంతరం రోజుకు 4 కువైటీ దినార్లు చెల్లించాల్సి ఉంటుందని నిబంధనల్లో పేర్కొన్నారు. డొమెస్టిక్ వర్కర్లకు సంబంధించిన నిబంధనలను అక్కడి ప్రభుత్వం రెగ్యులేట్ చేసింది. వారి వయసు 21-60 మధ్యలో ఉండాలి. యజమాని అభ్యర్థన మేరకు ఈ ప్రవేశ అనుమతులు జారీ చేస్తారు. ఈ రెసిడెన్సీ పర్మిట్ ఉన్న కార్మికులు నాలుగు నెలలపాటు కువైట్ వెలుపల ఉండేందుకు అనుమతి ఉంటుంది. ఆ తర్వాత స్పాన్సర్.. ఆబ్సెన్స్ పర్మిట్‌కు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. లేకపోతే రెసిడెన్సీ రద్దవుతుంది.

# మునీర్‌ను మోసేస్తున్నారు!

*జీవితకాల రక్షణపై స్కాలర్ విమర్శలు*



పాక్ ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్‌కు జీవితకాల రక్షణ కల్పించడంపై జేయూఐ-ఎఫ్ స్కాలర్ ముఫ్తీ తాకీ ఉస్మాన్ తీవ్ర విమర్శలు చేశారు. న్యాయపరమైన జవాబుదారీతనం నుంచి ఆయనకు రక్షణ కల్పించడం మత సిద్ధాంతాలకు విరుద్ధమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇటీవల మునీర్‌కు పలు కీలక హోదాలు లభించిన సంగతి తెలిసిందే. పాక్ ఆర్మీ చీఫ్‌గా పనిచేసిన ఆయన పదవీకాలం గతనెల 29తో ముగిసింది. ఆ నేపథ్యంలో పాక్ ప్రభుత్వం 27వ రాజ్యాంగ సవరణ ద్వారా సీడీఎఫ్ పదవిని సృష్టించి కట్టబెట్టింది. ఆ నియామకంతో పాక్‌లో అత్యంత శక్తివంతమైన వ్యక్తిగా నిలిచారు. దీంతో న్యాయపరమైన విషయాల్లో అధ్యక్షుడితో సమానంగా రక్షణ లభిస్తుంది. ఆయనను ప్రాసిక్యూట్ చేసే అవకాశం కూడా ఉండదు. ఐదేళ్లపాటు ఈ పదవిలోనే మునీర్ కొనసాగనున్నారు. దానికిముందు అరుదైన ఫీల్డ్ మార్షల్ హోదాను పొందిన సంగతి తెలిసిందే.

## కుప్పకూలిన హెలీకాప్టర్:

# ఐదుగురి దుర్మరణం

టాంజానియాలోని కిలిమంజారో పర్వతంపై ఓ హెలికాప్టర్ కుప్పకూలిపోవడంతో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. కిలిమంజారో పర్వతంపై ఉన్న బరాపు క్యాంపు సమీపంలో బుధవారం ఘటన చోటుచేసుకున్నట్టు టాంజానియా పౌర విమానయానశాఖ ప్రకటనలో తెలిపింది. పర్వతంపై ఉన్నవారిని వైద్యచికిత్స నిమిత్తం తరలించే క్రమంలో ప్రమాదం చోటుచేసుకున్నట్టు పేర్కొంది. మృతుల్లో ఇద్దరు విదేశీ పర్యాటకులతోపాటు డాక్టర్, టూరిస్ట్ గైడ్, పైలట్ ఉన్నట్టు వెల్లడించింది. అయితే, ఆ పర్యాటకులు ఏ దేశానికి చెందినవారనే వివరాలను మాత్రం తెలపలేదు. ప్రమాదానికి కారణం తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్టు స్థానిక పోలీసు అధికారి తెలిపారు.



# చెట్లెక్కించిన అభిమానం!



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికి అభిమానుల్లో ఉండే క్రేజ్ వేరే లెవల్. కోహ్లి ఆట చూసేందుకు అభిమానులు పోటెత్తుతుంటారు. ఈ క్రమంలో కోహ్లి బ్యాటింగ్ చూసేందుకు అభిమానులు ప్రమాదకర ఫీట్లు చేశారు. విజయ్ హజారే ట్రోఫీలో భాగంగా బెంగళూరు వేదికగా ఢిల్లీ, ఆంధ్ర జట్లు బుధవారం తలపడ్డాయి. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించిన విషయం తెలిసిందే. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి సెంచరీతో (131, 101 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్సు) మెరిశాడు. అయితే ఈ మ్యాచ్ లైవ్ ప్రసారం కాలేదు. అలాగే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గ్రౌండ్ గేట్లను తెరవకుండానే ఈ మ్యాచ్‌ను బీసీసీఐ నిర్వహించింది. దీంతో కోహ్లి అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కొంతమంది అభిమానులు మాత్రం ప్రమాదకర రీతిలో చుట్టుపక్కల ఉన్న చెట్లపైకి చేరి విరాట్ కోహ్లి బ్యాటింగ్‌ను వీక్షించారు. భద్రతా కారణాలను చూపుతూ కర్ణాటక ప్రభుత్వం ఎం.చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్‌లు నిర్వహించడానికి అనుమతి ఇవ్వలేదు. ఈ నేపథ్యంలో మ్యాచ్‌లను బెంగళూరులోనే ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌కు మార్చాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌ను అభిమానులు వీక్షించలేకపోయారు. దీంతో అభిమానుల కేరింతలు, చప్పట్లు లేకుండానే కోహ్లి బ్యాటింగ్‌కు వచ్చాడు. దాదాపు నిశ్శబ్ద వాతావరణంలోనే అతడు తన సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అయితే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి లాంటి స్టార్ బ్యాటర్లు ఆడే మ్యాచ్‌లనైనా ప్రత్యక్ష ప్రసారం చేయాలని పలువురు అభిమానులు బీసీసీఐని కోరుతున్నారు.

# జైస్వాల్‌ను ఎందుకు తీసుకోలేదు?



టీ20 ప్రపంచకప్ కోసం ఇటీవల భారత సెలక్టర్లు ప్రకటించిన భారత జట్టుపై విమర్శలు ఆగటం లేదు. యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్‌కు జట్టులో చోటు కల్పించకపోవడం అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. మూడు ఫార్మాట్లలో ఆడగలిగే సత్తా ఉన్న అతడిని ఎందుకు పక్కన పెట్టారని అభిమానులు సోషల్ మీడియాలో ప్రశ్నించారు. తాజాగా భారత మాజీ కెప్టెన్ దిలీప్ వెంగ్ సర్కార్ కూడా ఈ అంశంపై స్పందిస్తూ.. జట్టులోకి రావడానికి జైస్వాల్ ఇంకా చేయాలంటూ సూటిగా ప్రశ్నించాడు. అతని తప్పు లేకుండానే యశస్వి జైస్వాల్ ను పదే పదే తప్పించడం దురదృష్టకరం. అతను ఆటలోని అన్ని ఫార్మాట్లలో అద్భుతమైన ఫామ్లో ఉన్నాడు. జట్టులోకి రావడానికి అతను ఇంకా ఏం చేయాలో నాకు తెలియదు. మ్యాచ్ విన్నర్‌ను ఎప్పుడూ జట్టు నుంచి తప్పించకూడదు. టీ20 ప్రపంచకప్‌నకు ఎంపికైన వారంతా నాణ్యమైన ఆటగాళ్లే. శుభ్‌మన్ గిల్ ను పక్కన బెడుతూ సెలక్టర్లు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థిస్తా. గిల్‌కు బదులు ఎవరిని ఎంచుకుంటారని మీరు అడిగితే నేను జైస్వాల్ వైపు మొగ్గుచూపుతా. అతను క్లాస్ పెర్ఫార్మర్‌గా పదే పదే నిరూపించుకున్నాడు. ఎన్నోసార్లు జట్టుకు శుభారంభాలు అందించాడు. ఏ ఆటగాడినైనా ఒక ఫార్మాట్లో వరుసగా జట్టు నుంచి తప్పిస్తే ఇక తన అవసరం లేదని భావించి ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతాడు. క్రికెట్లో ఆత్మవిశ్వాసం అనేది చాలా ముఖ్యమని వెంగ్‌సర్కార్ అన్నాడు.

యశస్వి జైస్వాల్.. టీమిండియా తరపున జులై 2024లో చివరి టీ20 మ్యాచ్ ఆడాడు. తర్వాత అతను టెస్టులపై ఎక్కువ ఫోకస్ పెట్టేలా టీం మేనేజ్‌మెంట్ ప్రోత్సహిస్తోంది. జనవరి 11 నుంచి న్యూజిలాండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు భారత జట్టులో జైస్వాల్ ఎంపికైనా.. అతడు బెంచ్‌కే పరిమితమవడం ఖాయంగా కనిపిస్తోంది. ఎందుకంటే రెగ్యులర్ వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్., రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేస్తాడు.

# మరోసారి స్మిత్ సారథ్యంలో!

### బాక్సింగ్ డే టెస్ట్‌కు ఆసీస్ జట్టు ఇదే..



యాషెస్ సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో మెల్‌బోర్న్ వేదికగా శుక్రవారం ప్రారంభం కానున్న బాక్సింగ్ డే టెస్టుకు ఆస్ట్రేలియా జట్టును ప్రకటించారు. ఈ మ్యాచ్ నుంచి రెగ్యులర్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌కు విశ్రాంతినివ్వగా.. మరోసారి స్టీవ్ స్మిత్ సారథిగా వ్యవహరించనున్నాడు. అయితే, కమిన్స్‌తో పాటు వెటరన్ స్పిన్నర్ నాథన్ లియోన్ సైతం నాలుగో టెస్టుకు దూరమయ్యాడు. ఈ నేపథ్యంలో తుదిజట్టు కూర్పుపై కెప్టెన్ స్మిత్ అంచనాకు రాలేకపోయాడు. దీంతో పన్నెండు మంది సభ్యులతో కూడిన జట్టును గురువారం ప్రకటించారు. ప్లేయింగ్ ఎలెవన్‌లో రెండు స్థానాల కోసం పేసర్లు బ్రెండన్ డాగెట్, మైకేల్ నాసర్, జే రిచర్డ్సన్ మధ్య పోటీ ఉందని స్మిత్ ఈ సందర్భంగా పేర్కొన్నాడు. పచ్చగా ఉన్న మెల్‌బోర్న్ పిచ్‌ను నిశితంగా పరిశీలించిన తర్వాతే తాము తుదిజట్టును ఎంపిక చేసుకుంటామని స్మిత్ స్పష్టం చేశాడు. తద్వారా స్పిన్నర్ టాడ్ మర్ఫీకి మరోసారి మొండిచేయి తప్పదని సంకేతాలు ఇచ్చాడు. ఇదిలా ఉంటే.. మూడో టెస్టులో 82, 40 పరుగులతో ఆకట్టుకున్న ఉస్మాన్ ఖవాజా తన స్థానాన్ని పదిలం చేసుకున్నాడు. అయితే, వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్‌కు మాత్రం ఈ జట్టులో చోటు దక్కలేదు.

**ఆస్ట్రేలియా జట్టు**

ట్రావిస్ హెడ్, జేక్ వెదరాల్డ్, మార్నస్ లబుషేన్, స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ఉస్మాన్ ఖవాజా, అలెక్స్ క్యారీ (వికెట్ కీపర్), కామెరాన్ గ్రీన్, మిచెల్ స్టార్క్, స్కాట్ బోలాండ్, బ్రెండన్ డాగెట్, మైకేల్ నాసర్, జే రిచర్డ్సన్.

మరోవైపు ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టుకు ఇంగ్లండ్ తమ తుదిజట్టును ప్రకటించింది. జోఫ్రా ఆర్చర్ పక్కటెముకల నొప్పితో దూరం కాగా.. ఓలీ పోప్‌ను తప్పించింది. వీరి స్థానాల్లో గస్ అట్కిన్సన్, జేకబ్ బెతెల్ వచ్చారు.

**ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టుకు ఇంగ్లండ్ తుదిజట్టు**

జాక్ క్రాలే, బెన్ డకెట్, జేకబ్ బెతెల్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), విల్ జాక్స్, గస్ అట్కిన్సన్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్.

# తిరువనంతపురం చేరుకున్న టీమిండియా క్రికెటర్లు

*శ్రీలంకతో టీ 20 మ్యాచ్‌ల కోసం భారత మహిళా క్రికెట్ జట్టు తిరువనంతపురం చేరుకుంది. శ్రీలంక మహిళా జట్టు ప్రస్తుతం భారత్‌లో పర్యటిస్తోంది. ఇందులో భాగంగా టీమిండియాతో ఆ జట్టు విశాఖపట్నం వేదికగా రెండు టీ20లు ఆడింది. చివరి మూడు టీ20లు తిరువనంతపురం వేదికగా జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భారత మహిళల జట్టు విశాఖపట్నం నుంచి గురువారం తిరువనంతపురం చేరుకుంది. ఎయిర్‌పోర్టులో టీమిండియా సభ్యులకు సాదరస్వాగతం లభించింది. దీనికి సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఐదు టీ20ల ఈ సిరీస్లో టీమిండియా 2-0తో ముందంజలో ఉంది. మొదటి టీ20లో 8 వికెట్ల తేడాతో, రెండో టీ20లో 7 వికెట్ల తేడాతో భారత జట్టు విజయం సాధించింది. మూడో టీ20లోనూ గెలిచి.. సిరీస్ కైవసం చేసుకోవాలని టీమ్ ఇండియా చూస్తోంది. ఈ నెల 26. 28. 30 తేదీల్లో మిగిలిన మూడు టీ 20 మ్యాచ్‌లు తిరువనంతపురంలో జరుగుతాయి.*



# ఇంగ్లాండ్ జట్టు హెడ్‌కోచ్‌గా రవిశాస్త్రి కరెక్ట్!


యాషెస్ సిరీస్ -2025లో భాగంగా ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న ఇంగ్లాండ్ జట్టు.. ఇప్పటికే 3-0తో సిరీస్ ను కోల్పోయింది. తమ దేశంలో 'బజ్‌బాల్' ఆటలు చెల్లవనే రీతిలో కంగారూలు.. బెన్ స్టోక్స్ బృందానికి చెక్ పెట్టి మరో రెండు మ్యాచ్‌లు మిగిలి ఉండగానే ట్రోఫీని తమ సొంతం చేసుకున్నారు.

దీంతో యాషెస్ సిరీస్‌లో విఫలమవుతున్న ఇంగ్లాండ్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇంగ్లాండ్ హెడ్‌కోచ్ బ్రెండన్ మెకల్లమ్‌ను పదవి నుంచి తొలగించాలనే డిమాండ్లు ఎక్కువగా వినిపిస్తోన్నాయి. ఈ విషయంపై ఇంగ్లీష్ జట్టు మాజీ క్రికెటర్ మాంటీ పనేసర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లాండ్ కోచ్‌గా మెకల్లమ్ స్థానాన్ని భారత మాజీ క్రికెటర్, మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రితో భర్తీ చేయాలని ఇంగ్లాండ్ బోర్డుకు సూచించాడు.

ఇటీవల ఓ ప్రముఖ క్రీడా జర్నలిస్ట్‌కు పనేసర్ ఇంటర్వ్యూ ఇచ్చాడు. ఈ క్రమంలో ఆయన ఇంగ్లాండ్ జట్టు గురించి, యాషెస్ సిరీస్ గురించి పలు విషయాలపై మాట్లాడాడు. ఆస్ట్రేలియాను ఓడించగలిగే వ్యూహాలు రచించగల వ్యక్తి ఎవరో మీరు తెలుసుకోవాలి. కంగారుల బలహీనతలు, మానసికంగా, శారీరకంగా వారిని ఎదుర్కోవాలో తెలిసి ఉండాలి. వ్యూహాత్మకంగా వారిని దెబ్బకొట్టగలగాలి. ఇంగ్లాండ్ జట్టు తదుపరి హెడ్‌కోచ్‌గా రవిశాస్త్రి సరైన ఆప్షన్ అని తాను అభిప్రాయ పడుతున్నానని పనేసర్ స్పష్టంగా చెప్పాడు.

ఇక రవిశాస్త్రి విషయానికి వస్తే.. భారత హెడ్‌కోచ్‌గా ఆయన టెస్టు జట్టును విజయపథంలో నడిపించాడు. అతడి ఆధ్వర్యంలో భారత జట్టు ఆస్ట్రేలియా గడ్డపై వరుసగా టెస్టు సిరీస్‌లు గెలిచింది. 2018-19, 2020-21 మధ్య కాలంలో ఆసీస్‌ను చిత్తు చేసి.. రెండుసార్లు బోర్డర్- గవాస్కర్ ట్రోఫీని టీమిండియా సొంతం చేసుకుంది.

ఈ ట్రాక్ రికార్డ్‌ను ఆధారంగా చూసేకుని పనేసర్ ఈ వ్యాఖ్యలు చేశాడని పలువురు క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు న్యూజిలాండ్ మాజీ బ్యాటర్ బ్రెండన్ మెకల్లమ్ 2022లో ఇంగ్లాండ్ టెస్టు జట్టు హెడ్‌కోచ్‌గా బాధ్యతలు స్వీకరించాడు.



2025లో ఇంగ్లాండ్ పరిమిత ఓవర్ల క్రికెట్ హెడ్‌కోచ్‌గానూ మెకల్లమ్ బాధ్యతలు చేపట్టాడు. 2027 వరకు అతడికి కాంట్రాక్టు ఉంది. అయితే, ఇంగ్లండ్ జట్టు వరుస వైఫల్యాల నేపథ్యంలో 44 ఏళ్ల మెకల్లమ్‌ను పదవి నుంచి దించేయాలనే డిమాండ్లు వస్తున్నాయి. ప్రారంభంలో 'బజ్‌బాల్' అంటూ దూకుడైన విధానంతో స్టోక్స్ బృందంతో మెకల్లమ్ మెరుగైన ఫలితాలు రాబట్టాడు. కానీ ఇటీవలి కాలంలో ఇంగ్లీష్ జట్టు స్థాయికి తగ్గ ప్రదర్శనలు ఇవ్వడంలో మునుపటి జోరు కొనసాగించలేకపోతోంది. ఇక యాషెస్ సిరీస్‌లో భాగంగా.. పెర్త్ వేదికగా తొలి టెస్టులో ఎనిమిది వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా చేతిలో ఇంగాండ్ ఓడింది. బ్రిస్బేన్‌లో జరిగిన పింక్ బాల్ టెస్టులోనూ ఇదే చేదు ఫలితాన్ని చవిచూసింది. అలానే అడిలైడ్ వేదికగా ముగిసిన మూడో టెస్టులోనూ ఆసీస్ చేతిలో చిత్తుగా ఓడి.. వరుసగా రెండోసారి సిరీస్‌ను కోల్పోయింది. ఇరుజట్ల మధ్య బాక్సింగ్ డే టెస్ట్ (డిసెంబరు 26-30)కు మెల్‌బోర్న్ వేదికగా జరగనుంది.

# రక్తమోడుతున్న ట్రెండ్ సినిమా!

ప్రస్తుత సినిమాలు వెండితెరను ఎరుపెక్కిస్తున్నాయి. తెరపై కోత ఎంత వైలెంట్‌గా ఉంటే, సినిమా అంత వైబ్రెంట్‌గా ఉంటుందన్న భావన దర్శకులు, హీరోల్లో కనిపిస్తోంది. తాజాగా విడుదలైన 'రౌడీ జనార్ధనా' గ్లింప్స్‌లో విజయ్ దేవరకొండ కత్తితో విజృంభించాడు. ఎదురొచ్చిన రౌడీలను చెరకు గడలు నరికినట్టు నరికేశాడు. మరుసటి రోజే 'మైసా' అంటూ రష్మిక తుపాకీతో దడదడలాడించింది. వీరిద్దరి సినిమాలకు సంబంధించిన గ్లింప్స్ చూసి, నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. 'రా అండ్ రస్టిక్'గా ఉన్నారంటూ కితాబిస్తుంటే.. మరికొందరు వైలెంట్ కపుల్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇది ఇక్కడితో అయిపోలేదు. 2026లో మరింత వైలెంట్‌గా ఉండబోతోంది. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న అనేక చిత్రాల నేపథ్యం అదే. పక్కింటి కుర్రాడిగా ఉన్న ముద్రను నెమ్మదిగా చెరిపేసుకుని, మాస్ హీరోగా అవతరించే పనిలో ఉన్నారు నాని. ఆయన నటించిన 'దసరా'తో మెట్టు ఎక్కారు. తర్వాత వచ్చిన 'హిట్'ని ఫ్యామిలీతో చూడొద్దని ఆయనే స్వయంగా చెప్పారంటే.. నాని అడుగులు ఎటువైపు పడుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. ఇక 'దసరా'కు మించి 'ప్యారడైజ్'లో 'జడల్'గా నాని విజృంభణ ఉండటం ఖాయమని ప్రచార చిత్రాలు చెబుతున్నాయి. దీనికి కూడా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తుండటంతో.. ఆ అంచనాలు రెట్టింపవుతున్నాయి. తాజాగా రవిబాబునుంచి మరో వైవిధ్య కథ రాబోతోంది. 'రేజర్' పేరుతో విడుదల చేసిన వీడియోలో మనుషుల్ని కూరలు కోసినట్టు కోసేస్తున్నారు. హాలీవుడ్ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్లకే కొత్త పాఠాలు చెప్పేలా రవిబాబు విజన్ ఉంది. సందీప్ వంగా 'యానిమల్'లో వైలెన్స్ చూశాం. ఇప్పుడు ప్రభాస్ 'స్పిరిట్'తో అది పెరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. ఇక



బాలీవుడ్‌లో 'ధురంధర్2' వంటి వాటి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.

'జనం కోరేది మనం సేయడమా.. మనం చేసేది జనం చూడడమా' అంటాడు 'పాతాళ భైరవి'లో మాంత్రికుడు. ఎప్పటికప్పుడు ట్రెండ్ మారిపోతోంది. వెబ్‌సిరీస్‌లతో ప్రేక్షకులు ఘాటుదనానికి బాగానే అలవాటుపడ్డారని దర్శక- నిర్మాతలు అంటున్నారు. 'రౌడీ జనార్ధనా' గ్లింప్స్ సందర్భంగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. 'ఇంత రక్తపాతం అవసరమా?' అని అడిగితే.. 'ప్రస్తుతం బ్లాక్ బస్టర్ అవుతున్న సినిమాలన్నీ ఎలాంటివో చూస్తున్నాం. అవే వాళ్లకు నచ్చుతున్నాయి. వాళ్ల దారిలో వెళ్లకపోతే, మా దారి మేము వెతుక్కోవాల్సి వస్తుంది. ట్రెండ్ ఫాలో అవ్వకపోతే, మనం వెనకబడిపోతాం అంటున్నారు. కంటెంట్ డిమాండ్ చేస్తోందంటూ మోతాదు గట్టిగానే దట్టిస్తున్నారు. కథలో, నటనలో వైలెంట్ ఉంటే బాగుంటుందని కానీ, సినిమాయే వైలెంట్‌గా ఉంటే, ప్రేక్షకులు సైలెంట్ అయిపోరూ!

# దేవర-2పై ఆసక్తికర టాక్



ఎన్టీఆర్ హీరోగా పలు భారీ సినిమాల లైనప్‌ని సెట్ చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రాల్లో దర్శకుడు కొరటాల శివతో చేయాల్సి ఉన్న సీక్వెల్ దేవర-2 కూడా ఉంది. పార్ట్ 1 మంచి సక్సెస్ సాధించగా.. పార్ట్-2 కోసం అభిమానులు ఎదురుచూసారు. ఈ సినిమా కోసం చూస్తున్న ఫ్యాన్స్‌కి మధ్యలో కొంచెం గందరగోళం నెలకొంది.

సీక్వెల్ ఉందీ లేదూ అంటూనే కొంతకాలం గడిచాక దాదాపు సినిమా లేదనే టాక్ స్థిరపడిపోయింది. కానీ లేటెస్ట్‌గా మళ్లీ మారిన సమీకరణలతో దేవర-2 ట్రాక్‌లోకి వచ్చినట్టుగా కొత్త ట్విస్ట్ వినిపిస్తుంది. ఈసారి కొరటాల ప్రిపేర్ చేసిన వెర్షన్ తారక్‌కి నచ్చినట్టే రూమర్స్ వినిపిస్తున్నాయి. దీనితో మళ్లీ ట్విస్ట్ ఇస్తూ దేవర ఆగమనం గ్యారెంటీ అన్నట్టే ఇప్పుడు వినికిడి. సో ఇందులో ఎంతవరకు నిజం ఉందనేది అధికారిక ప్రకటన వస్తే కానీ క్లారిటీ రాదు.

# మంచి కథలను ఎంచుకుంటున్నా

అనవసరమైన అంశాల్లో తన పేరును చేర్చినప్పుడు తాను 12 రోజులపాటు ఎంతో బాధపడినట్టు నటుడు నందు అన్నారు. ఆ సమయంలో తన భార్య గీతా మాధురి అన్న ఒక్క మాట తలచుకుంటే ఇప్పటికీ కన్నీరు ఆగదని భావోద్వేగానికి గురయ్యారు. నందు హీరోగా తెరకెక్కిన చిత్రం 'సైక్ సిద్ధార్థ'. జనవరి 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో నందు తన కెరీర్, ఫ్యామిలీ గురించి మాట్లాడారు. "నేను ఈ ఫీల్డ్‌లో లేకపోతే నామీద అలాంటి రూమర్స్ వచ్చే అవకాశమే ఉండేది కాదు. చూసే వాళ్లు ఎన్నో అనుకుంటారు. కానీ, వాళ్లెవరికీ దీని వెనక ఏం జరుగుతుంది, ఎన్ని గేమ్స్ ఉంటాయి, మనల్ని ఎలా ఇరికిస్తారు వంటి విషయాలు అర్థం కావు. మనకు బ్యాక్‌గ్రౌండ్ లేకపోతే మనం ఏంచేయలేమని సంబంధం లేని అంశాల్లో మన పేర్లు చేరుస్తారు. నేను చేయని పనికి నామీద ఆరోపణలు వచ్చాయి. ఆ సమయంలో నాతో పాటు నా కుటుంబం మొత్తం బాధ పడింది. అప్పుడు గీత నాతో చెప్పిన మాట ఇప్పటికీ గుర్తుంది. ఇక్కడ ఉండలేం. అన్నీ వదిలేసి వేరే దేశానికి వెళ్లిపోయి హోటల్లో పని చేసుకుందాం' అని అన్నది. ఆ మాటలు గుర్తుచేసుకుంటే ఇప్పటికీ కన్నీళ్లు ఆగవు" అన్నారు. ఇండస్ట్రీలో ఉన్న నెపోటిజం గురించి నందు మాట్లాడుతూ.. 'నెపోటిజం వల్ల సినిమాల్లో అవకాశాలు వస్తాయి కానీ, అవి ఆదరణ సొంతం చేసుకొంటాయని చెప్పలేం. మంచి సినిమా అయితేనే ఆడియన్స్ ఆదరిస్తారు. ఒకప్పుడు కథల ఎంపికలో తప్పులు చేశాను. డబ్బు కోసం ఏదో ఒకటిలే అని అంగీకరించి నటించాను. ఆ ప్రభావం నా కెరీర్‌పై బాగా పడింది. ఇప్పుడు మంచి కథలను ఎంచుకోవాలని నిర్ణయించుకున్నా. అందుకే మూడేళ్ల గ్యాప్ తీసుకొని 'సైక్ సిద్ధార్థ' చేశా. ఈ చిత్రంతో నాకు మంచి గుర్తింపు వస్తుందని నమ్మకం ఉంది" అని నందు అన్నారు.



# జైలర్-2 బోర్డులో షారుక్



రజనీకాంత్ కథానాయకుడిగా నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన చిత్రం 'జైలర్'. బ్లాక్‌బస్టర్ హిట్‌ను అందుకున్న ఈ సినిమా ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకుంది. ఇప్పుడొస్తున్న సీక్వెల్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. వాటిని సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి రెట్టింపు చేశారు. 'జైలర్'లో పలు భాషలకు చెందిన అగ్రతారలు అతిథి పాత్రల్లో మెరిసిన విషయం తెలిసిందే. రెండో భాగంలోనూ ఆ సందడి కొనసాగనుంది. సీనియర్ నటుడు మిథున్ చక్రవర్తి కూడా ఇందులో కీలకపాత్రలో కనిపించనున్నారు. తాజాగా ఆయన ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'జైలర్-2' భారీస్థాయిలో రానుందన్నారు. ఇందులో మోహన్‌లాల్, షారుక్ ఖాన్, రమ్యకృష్ణ, శివరాజ్‌కుమార్‌లు అతిథిపాత్రల్లో కనిపించనున్నట్లు తెలిపారు. దీంతో షారుక్ ఇందులో ఉన్నట్టు ఎన్నోరోజుల నుంచి వస్తోన్న వార్తలకు బలం చేకూరినట్టయ్యింది. తన పాత్ర గురించి ఇటీవల శివరాజ్‌కుమార్ కూడా మాట్లాడారు. "మొదటి భాగం ఎక్కడ ఆగిపోయిందో అక్కడి నుంచే సీక్వెల్ ప్రారంభమవుతుంది. పార్ట్2లో నా పాత్ర నిడివి మొదటి భాగంతో పోలిస్తే ఎక్కువ. కొన్నిరోజులు షూటింగుకు కూడా హాజరయ్యాను. జనవరిలో మిగిలిన షూటింగ్ పూర్తి చేస్తాను" అని చెప్పారు. వచ్చే ఏడాది జూన్ 12న 'జైలర్ 2'ను విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తోంది.

## నేను ఫిట్‌గా.. గ్లామరస్‌గా ఉన్నా

తాను ఏ విషయంలోనైనా బాధ పడకుండా బలంగా ముందుకు సాగుతానని నటి అనసూయ అన్నారు. హీరోయిన్ల దుస్తులపై శివాజీ వ్యాఖ్యలు చేయడం తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. తన వ్యాఖ్యలపై ఆయన వివరణ ఇచ్చే క్రమంలో అనసూయ పేరును ప్రస్తావించగా.. ఆమె వరుస పోస్టులతో స్పందించారు. ఈ క్రమంలో తాజాగా ఎక్స్ వేదికగా కొన్ని పోస్టులు పెట్టారు. "ప్రస్తుతం జరుగుతోన్న దాన్ని పక్కనపెడితే.. నేను ఏ విషయంలోనైనా నా అభిప్రాయాన్ని బలంగా వినిపిస్తాను. దేనికీ ప్రభావితం కాకుండా ధైర్యంగా నిలబడతాను. ఎన్నో ఏళ్లనుంచి సమాజంలో నిర్లక్ష్యం చేసిన అంశాన్ని అర్థమయ్యేలా చెప్పి, దానిపై పోరాటం చేయడమే నా ఉద్దేశం. ఎన్ని జరిగినా చెప్పింది చేయడానికి నేను ఎప్పుడూ కట్టుబడి ఉంటాను. మీరు అలా అసూయపడుతూనే ఉండండి. మేం మరింత శక్తిమంతంగా, ఆకర్షణీయంగా ముందుకుసాగుతాం" అని అనసూయ తన పోస్టులో రాసుకొచ్చారు. జరుగుతున్నదాన్ని చెప్పడం చేతకాక కొందరు తన వయసు గురించి ప్రస్తావిస్తున్నారని ఆమె అసహనం వ్యక్తంచేశారు. తాను ఫిట్గా, గ్లామరస్‌గా ఉన్నానని చెప్పారు. పాతతరం ఆలోచనలను మనం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం లేదని ఆమె అభిప్రాయపడ్డారు.

